# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 16, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


## ఎమ్మెల్సీ పోలింగ్ విధులపై సంపూర్ణ అవగాహన ఉండాలి..




16లో.. కలెక్టర్ సత్యప్రసాద్

2 లో..



# ఉద్యోగాలకై ఎదురుచూపులు

**రోడ్డున పడ్డ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు**

**ఆగ్రో ఇండస్ట్రీస్ లో 2017లో నియామకాలు**

**27 మందిని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా నియామకం**

**ఏడు సంవత్సరాలు ఉద్యోగాలు నిర్వహణ**

**15 మందిని సమాచారం లేకుండా తొలగింపు**

**ఐదు నెలల వేతనాలు 13 నెలల పిఆర్సి ఏరియల్ ఇవ్వని వైనం**

**ఉద్యోగాలు ఇచ్చి వేతనాలు అందజేయాలని వేడుకోలు**

జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త: గత ప్రభుత్వం ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులను అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా నియమించుకొని, ఎలాంటి సమాచారం లేకుండానే, వేతనాలు ఇవ్వకుండానే అకస్మాత్తుగా తొలగించడంతో, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడంతోపాటు కుటుంబాన్ని పోషించలేక రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2017 సంవత్సరంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ అనుబంధ సంస్థ అయిన ఆగ్రో ఇండస్ట్రీస్ లో ఉద్యోగులు అవసరం కాగా డిగ్రీ, ఎంబీఏ ,ఎంసీఏ చేసిన వారిని రాష్ట్రవ్యాప్తంగా 27 మందిని నియమించుకున్నారు. థర్డ్ పార్టీ సురక్ష ఏజెన్సీ సంస్థ ద్వారా ఒప్పందాలు చేసుకొని అప్పగించి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలు ఇచ్చినారు. వీరు ఆ గ్రోస్ సేవా కేంద్రాలు సందర్శించి ఫర్టిలైజర్ ,సరఫరా యూరియా కాంప్లెక్స్ ఎరువులు తదితర రైతుల సంబంధించిన ఎరువులు విక్రయాలు చేయాల్సి ఉంటుంది.



# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటి చేస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వుట్కూరి నరేందర్ రెడ్డి సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలంగాణ ఎస్.సి,ఎస్.టి ఉపాధ్యాయ సంఘం తెలియజేసింది. తెలంగాణ ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ నరేందర్ రెడ్డి కి రాష్ట్రంలో ఉన్న ఎస్సి, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను వారి జనాభా ఆధారంగా... 16లో...

## కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం

# ఎప్పుడు ఇస్తారో చెప్పాలి..

**ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మ్యానిఫెస్టోలో పేదింటి ఆడపిల్ల పెళ్లికి కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి దానిని అమలు చేయడంలో తత్సారం చేస్తున్నారన్నారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఎప్పుడు ఇస్తారో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసిఆర్) ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి పథకం మాత్రమే ఇప్పటికి అమలవుతుందని, ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇచ్చేల చూస్తామని..



2 లో..

# ఉద్యోగాలకై ఎదురుచూపులు

మొదటి పేజి తరువాయి..

ఈ ఉద్యోగులు వీటితోపాటు రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో ప్రభుత్వం సంబంధించిన పరికరాలు వాహనాలు ట్రాక్టర్స్, ఆటోలు ,రోడ్డు షిప్పింగ్ మిషన్లు గ్రామపంచాయతీ ద్వారా ట్రాక్టర్లు రోడ్డు షిప్పింగ్ మిషన్లు ఆటోలు తదితరాలు అందజేయాల్సి ఉంటుంది. వీరితోపాటు కాంట్రాక్టు ఉద్యోగులుగా 18 మంది ఆ గ్రోస్ ఇండస్ట్రీలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆగ్రోస్ సంస్థ, సురక్ష ఏజెన్సీ ఎలాంటి సమాచారం లేకుండానే రాష్ట్రంలో 12 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఉంచుకొని 15 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులను మే 2024 సంవత్సరంలో తొలగించింది. కాగా తొలగించిన 15 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఐదు నెలల వేతనాలు అందజేయడంతో పాటు 13 నెలల పిఆర్సి ,ఏరియల్ ఇవ్వకనే తొలగించడంతో వీరు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు వారికి ఇష్టం ఉన్న వారిని ఉంచుకొని కొందరిని తొలగించడం ఏమిటని తొలగించబడ్డ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడు సంవత్సరాలు సేవలు చేయించుకొని ఒకేసారి ఎలాంటి సమాచారం లేకుండా ఐదు నెలల వేతనాలు ఇవ్వకుండా 13 నెలల పిఆర్సి ఏరియల్ ఇవ్వకుండా తొలగించడంతో మేము రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించి ఏడు సంవత్సరాలు చేసిన మా సేవలు గుర్తించి ఔట్సోర్సింగ్ గా ఉద్యోగాలు ఇవ్వాలని అలాగే ఐదు నెలల వేతనాలు ఇవ్వాలని 13 నెలల పిఆర్సి ఏరియాస్ అందజేయాలని మా కుటుంబాలు రోడ్డున పడి ఆత్మహత్య లు చేసుకోక ముందే ఆదుకొని ఎప్పటిలాగే ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని వేడుకుంటున్నారు.

### ఉద్యోగాలు ఇచ్చి మా కుటుంబాలను ఆదుకోవాలి నరమెట్ట గౌతం : జగిత్యాల



నా పేరు గౌతమ్ నేను ఆగ్రోస్ సంస్థ లో గత కొన్ని సంవత్సరాలుగా పెద్దపల్లి మరియు రాజన్న సిరిసిల్ల జిల్లాలకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గా పనిచేశాను కానీ మా ఉన్నంత అధికారులు మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మరియు ఏజెన్సీ కూడా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మమ్మల్ని విధుల నుంచి తొలగించి మా యొక్క జీతాలు మరియు పిఆర్సి ఏరియాస్ ఇవ్వకుండా ఇబ్బందికి గురి చేస్తున్నారు ఏజెన్సీ వాళ్ళు కూడా ఎలాంటి రెస్పాండ్ ఇవ్వకుండా చాలా ఇబ్బంది గురి చేస్తున్నారు దయచేసి ఈ విషయాన్ని అగ్రికల్చర్ కమిషనర్ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు దృష్టిలో ఉంచుకొని మా యొక్క బకాయిలు ఇప్పించి మమ్మల్ని తిరిగి ఉద్యోగంలోకి చేర్చుకొని మా కుటుంబాలకు అండగా ఉండాలని కోరుకుంటున్నాము

### ఎలాంటి సమాచారం లేకుండా ఆకస్మాత్తుగా తొలగించారు : పెసరు వికాస్,నిర్మల్

నా పేరు వికాస్ నేను ఆగ్రోస్ సంస్థ లో గత కొన్ని సంవత్సరాలుగా ఆదిలాబాద్ మరియు నిర్మల్ జిల్లాలకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గా పనిచేశాను కానీ మా ఉన్నంత అధికారులు మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మరియు ఏజెన్సీ కూడా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మమ్మల్ని నిధుల నుంచి తొలగించి మా యొక్క జీతాలు మరియు పిఆర్సి ఏరియాస్ ఇవ్వకుండా ఇబ్బందికి గురి చేస్తున్నారు ఏజెన్సీ వాళ్ళు కూడా ఎలాంటి రెస్పాండ్ ఇవ్వకుండా చాలా ఇబ్బంది గురి చేస్తున్నారు దయచేసి ఈ విషయాన్ని అగ్రికల్చర్ కమిషనర్ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు దృష్టిలో ఉంచుకొని మా యొక్క బకాయిలు ఇప్పించి మమ్మల్ని తిరిగి ఉద్యోగంలోకి చేర్చుకునే విధంగా చూడాలని కోరుకుంటున్నాము



### మా కుటుంబం రోడ్డున పడ్డది ప్రభుత్వం ఆదుకోవాల: యల్ల అనురాధ జగిత్యాల



నా పేరు అనురాధ నేను ఆగ్రోస్ సంస్థలు జగిత్యాల రీజినల్ ఆఫీస్ లో అటెండర్ గా పనిచేశాను నాకు ఎలాంటి సమాచారం లేకుండా తీసేసి నా యొక్క జీతాలు పిఆర్సి ఏరియాస్ ఇవ్వకుండా నన్ను చాలా ఇబ్బందికి గురి చేస్తున్నారు దయచేసి మాకు రావలసిన బకాయిలు ఇప్పించి మమ్మల్ని మళ్ళీ ఆ గ్రూప్ లోకి తీసుకొని మా కుటుంబాలను ఆదుకోవాలని కోరుకుంటున్నాను

### కుటుంబ పోషణ భారమైంది మళ్లీ ఉద్యోగాలలో చేర్చుకోవాలి కాసారపు మధుసూదన్ జగిత్యాల

నా పేరు మధుసూదన్, నేను ఆగ్రోస్ సంస్థ లో గత కొన్ని సంవత్సరాలుగా జగిత్యాల మరియు కరీంనగర్ జిల్లాలకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గా పనిచేశాను, కానీ మా ఉన్నత అధికారులు మరియు ఏజెన్సీ వాళ్ళు కూడా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మమ్మల్ని విధుల నుంచి తొలగించి, మాకు రావాలిన 5 నెలల జీతాలు మరియు ఒక సంవత్సరం పిఆర్సి ఏరియాస్ ఇవ్వకుండా ఇబ్బందికి గురిచేస్తున్నారు, మా గోడు ఎవరికి చెప్పుకున్న పట్టించుకోవడం లేదు, మాకు జీతాలు రాకపోవడం వలన కుటుంబ పోషణ భారంగా ఉంది, దయచేసి ఈ విషయాన్ని అగ్రికల్చర్ కమిషనర్ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు దృష్టిలో ఉంచుకొని మా యొక్క బకాయిలు ఇప్పించి మమ్మల్ని తిరిగి ఉద్యోగంలోకి చేర్చుకునే విధంగా చూడాలని కోరుకుంటున్నాము



# బీసీలు ఐక్యమత్యమే ముందుకు సాగాలి



చందుర్తి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

బీసీలు ఐక్యమత్యంగా ముందుకు సాగాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు అన్నారు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు చందుర్తి మండల అధ్యక్షులు అమర బండ ప్రసాద్ ఆధ్వర్యంలో బీసీ ముఖ్య నాయకుల మండల స్థాయి సమావేశం జోగాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు మాట్లాడుతూ.. బీసీలు నూటికి 60 శాతం ఉన్న విద్య ,ఉద్యోగ,రాజకీయాల్లో తమ వాటా తమకు దక్కేవరకు పల్లె పల్లెనా బీసీలంతా ఏకతాటి పైకి వచ్చి బీసీల హక్కుల సాధన కోసం పోరాటం చేయాలన్నారు, పిల్లల భావితరాలు బాగుండాలంటే బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం గ్రామ గ్రామాన బీసీ ఉద్యమం చేపట్టాలన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగోని గోపి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బిల్లా వెంకట్రాములు, జిల్లా మహిళా అధ్యక్షులు నాగారం కొమరవ్వ,జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్ ,జిల్లా జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సబ్బు ఏలేందర్, నాయకులు హనుమయ్యా చారి, బిల్లా వాణి, అధ్యక్షులు కోడం రవి, పండుగ గంగ, బాధా పోషవ్వ, జక్కని త్రివేణి, వనపర్తి సతీష్ , తిప్పని శ్రీనివాస్, మాట్కం మల్లేశం, బొరిగె ప్రసాద్ , రమేష్ (చంటి) మీసాల మల్లేష్ పటేల్, పరమల మలేష్ యాదవ్, పెంచాల మహేష్,వివిధ గ్రామ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఎప్పుడు ఇస్తారో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలి..



మొదటి పేజి తరువాయి..

హామీ ఇచ్చి, ఇప్పటి వరకు ఒక్కరికి కూడా తులం బంగారం అందించలేదని కౌశిక్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.తాను ఎమ్మెల్యే అయిన తర్వాత ఇప్పటి వరకు సుమారు వెయ్యికి పైగా కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసానని, కానీ ప్రభుత్వ హామీగా వచ్చిన తులం బంగారం మాత్రం ఎవరికి రాలేదని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు వివాహాలు జరిగిన ప్రతి ఒక్క పేదింటి ఆడపిల్లకు కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అందించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలకు చెందిన సుమారు 300కు పైగా కళ్యాణలక్ష్మి దరఖాస్తులపై సంతకాలు చేసినట్లు తెలిపారు. ప్రభుత ్వం ఎన్నికల రోజులు ప్రజలను మభ్యపెడుతుందో..? తులం బంగారం హామీ అమలు చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదినం సందర్భంగా రాష్ట్రం, దేశం పచ్చగా ఉండాలనే సంకల్పంతో గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు కనీసం మూడు మొక్కలు నాటి, సంరక్షించాలని ఆయన అన్నారు. అనంతరం వృక్షార్చన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాజా మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, బిఆర్ఎస్ నేతలు మొలుగు దిలీప్, బాబు, రంజీత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

### ప్రమాదంలో గాయపడిన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా... ఎమ్మెల్యే కౌశిక్

హుజురాబాద్ నియోజకవర్గం చెల్పూర్ గ్రామానికి చెందిన పుల్ల సృజన్ ప్రైవేట్ కంపెనీ తరుపున వ్యాపార టూర్ కోసం బ్యాంకాక్ వెళ్లి అక్కడ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో అతను ప్రస్తుతం బ్యాంకాక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న సృజన్ భార్య స్నేహ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కలుసుకుని భర్తను స్వదేశానికి తీసుకురావాలని విజ్ఞప్తి చేయగా, కుటుంబ సభ్యుల ఆవేదనను గమనించిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తక్షణమే చర్యలు ప్రారంబించారు. బ్యాంకాక్‌లోని అధికారులతో సృజన్‌ను పంపిన ప్రైవేట్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి అతని తిరుగు ప్రయాణానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయిస్తామన్నారు. బ్యాంకాక్‌కు పంపిన కంపెనీ సృజన్‌కు లభించాల్సిన అన్ని రకాల ప్రయోజనాలను అందించాల్సిందేనని, అతని వైద్య ఖర్చులపై ప్రత్యేకంగా దృష్టి సారించి, కుటుంబానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కౌశిక్‌రెడ్డి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం పట్ల సృజన్ కుటుంబ సభ్యులు తనకు కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి నియోజకవర్గ ప్రజలు, రాజకీయ నేతలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# సనుగుల లో సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

చందుర్తి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

చందుర్థి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాల సనుగులలో ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ ఆద్వర్యంలో సంతు సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల ను శనివారంఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సేవాలాల్ 1739 ఫిబ్రవరి 15వ తేదీన అనంతపూర్ జిల్లా గుత్తి మండలంలోని రాంజీనాయక్ తాండాలో భీమానాయక్ ధర్మణిమాత దంపతులకు జన్మించాడని, సేవాలాల్ అమ్మవారైన జగదాంబ మాత భక్తుడు సేవాలాల్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని,వీటిలో ఫేరి ఫర్ ఉద్యమం ఒకటి పేరి అనగా ఆంగ్లేయులు,ఇస్లామ్ పై యుధం చేయడం. ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడిలు అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షించడం మొదలైనవి ఉద్యమాలు చేశారన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్,మేకల పద్మ, నాగమణి,చింతల హరిష్మ, యాస నవ్య లు తదితరులు పాల్గొన్నారు.

# అర్చకులు రంగరాజన్‌పై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి..

## మైనార్టీ సీనియర్ నాయకులు ముజాహిద్ హుస్సేన్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

నిత్యం దూప, దీప నైవేద్యాలు అందిస్తూ, వేద మంత్రోశ్చరణల మధ్య కాలం గడుపుతున్న అర్చకులలో ఒకరైన చిలుకలూరి బాలాజి ఆలయ ప్రధాన అర్చకులు రంజరాజన్‌పై కొందరు చేసిన దాడిని తీవ్ర ఖండిస్తున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మజీద్, ఈద్గా కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ ముజాహిద్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ రామరాజ్యం అని పేరు చెప్పుకుని వేద బ్రాహ్మణుడు, బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై కొందరు దాడి చేయడం హేయమైన చర్య అని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిఐజి, డిఏజి పోలీస్ శాఖకు ఆయన విజ్ఞప్తి చేసారు. సుమారు 20మందికి పైగా అర్చకుని ఇంట్లోకి చొరబడి హంగామా సృషించినట్లు ఆయన తెలిపారు. నల్లరంగు దుస్తులు ధరించి ప్రైవేట్ సైన్యాన్ని తలపించేలా వచ్చిన గుంపు చిలకలూరి బాలాజీ ఆలయం సమీపంలో ఉన్న రంజరాజన్ ఇంట్లోకి చొరబడి రంగరాజన్‌ను పలు ప్రశ్నలు అడిగి, ఆపై ఎమితెలియని వాడివి, పురోహితని రూపంలో ఉన్న కపట వేషదారి అంటూ దూషిస్తూ దాడికి పాల్పడే వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుందని, ఆ వీడియో ఆధారంగా నిందితులను కఠినంగా శిక్షించాలని ముజాహిద్ హుస్సేన్ డిమండ్ చేసారు. అర్చకుడు రంజరాజన్‌కు అన్ని రకాల సెక్యూరిటీ కల్పించాలని, అన్ని మతాలలోని పురోహితులకు ఇటువంటి దాడి పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారి, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేసారు.

# ట్రాకింగ్ సిస్టంతో అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట

- ఇసుక రీచ్‌ల వద్ద 400 మీటర్ల మేర సిసి రోడ్డు నిర్మించాలి
- రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్
- ఇసుక రీచ్‌లను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన మైనింగ్ కార్యదర్శి

ముత్తారం, ప్రభాతవార్త.



జిల్లాలో ఇసుక రవాణా జరిగే వాహనాలకు ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్ సూచించారు. శనివారం పెద్దపల్లి జిల్లాకు వచ్చిన ఆయనను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్వాగతించారు. అనంతరం ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, జిల్లెలపల్లి గ్రామాల్లో ఉన్న ఇసుక రీచ్‌లను టిజిఎండిసి వైస్ చైర్మన్ బిఆర్‌వి సుశీల్ కుమార్‌లతో కలిసి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా నివారణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సామన్య ప్రజలకు అతి తక్కువ ధరకు ఇసుక అందుబాటులోకి తీసుకు రావాలని, నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద 400 మీటర్ల మేర సిసి రోడ్డు నిర్మించాలని, అదేవిధంగా డిస్పాచ్ సెంటర్‌లను మరింత పెంచాలని అన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద నిరంతరం నిఘా ఉండేలా 360 డిగ్రీ కెమరాలు, లైట్స్ ఏర్పాటు చేయాలని, ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన పెన్షింగ్‌తోపాటు ఒకే ఎంట్రీ, ఎగ్జిట్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, బ్లాక్‌మార్కెట్ అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో మంథని ఆర్డీఓ సురేష్, అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ శ్రీనివాస్, తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## నిశ్చితార్థం వేడుకల్లో దుద్దిళ్ల శ్రీనుబాబు



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి శుక్రవారంపేట గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు కొడారి మల్లేష్ యాదవ్ కుమార్తె రమశ్రీ సంపత్ నిశ్చితార్థం శనివారం గ్రామంలో జరిగింది. ఈ వేడుకల్లో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ యువ నాయకులు దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా, మంథని మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు జక్కుల సాయి గౌడ్, నాయకులు విలాసాగరపు శ్రీనివాస్, రావుల కుమార్, దుంద్ర మధూకర్, బియ్యాని శివ కుమార్, మామిడి సంపత్, సోంశెట్టి నరేష్ తదితరులున్నారు.

## మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్ పరామర్శ



కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలంలో ఇటీవల మరణించిన మృతుల కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం పరామర్శించారు. కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన కొల్లాపూర్ వేణు గోపాల్, వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కదిరే శ్రీనివాస్ గౌడ్, తాటి చెట్టు మీద నుంచి పడి మరణించిన నిమ్మపల్లి గ్రామానికి చెందిన దొంతర వేణి రాజారాం గౌడ్, కొత్తకొండ దేవయ్య, కొనరావుపేట మండల కేంద్రానికి చెందిన మంగలిపల్లి బాలయ్య, దుర్ల మొగులయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట పలువురు నాయకులున్నారు.

## క్వారీ కార్మికులు, గ్రామస్తులకు ఉచిత వైద్య శిబిరం

కమలాపూర్, ప్రభాత వార్త:

మండలంలోని వంగపల్లి గ్రామస్తుల ప్రయోజనం కోసం సాలీడో రాక్స్ అండ్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఒక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కమలాపూర్ సిఎస్సి క్వారీ యొక్క ఏజిస్ ఆధ్వర్యంలో కంపెనీ ప్రాంగణంలో ఈ శిబిరం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వరుణ్ కుమార్ మాట్లాడుతూ... ఆరోగ్య సంస్థ యొక్క ప్రాథమిక లక్ష్యం, దాని కార్మికుల ఆరోగ్యం, శ్రేయస్సును, స్థానిక సమాజం యొక్క ఆరోగ్యం శ్రేయస్సును నిర్ధారించడం. " మేము మా ఉద్యోగులు, గ్రామస్తులకు నాణ్యమైన వైద్య సేవలను అందించడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఈ శిబిరం కొనసాగుతున్న మా ప్రయత్నాల్లో ఒక భాగమని ఆయన చెప్పారు. ఈ మెడికల్ క్యాంప్ లో వివిధ ఆరోగ్య వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు లబ్ధిదారులకు ఉచిత మందులు పంపిణీ చేశారు.

## సమగ్ర కుటుంబ సర్వే ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలి

- ముత్తారం ఎంపిడిఓ సురేష్

ముత్తారం, ప్రభాతవార్త.

సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించి ఈ నెల 16 నుంచి 28 వరకు వివరాలను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ముత్తారం ఎంపిడిఓ సురేష్ సూచించారు. మండలంలోని గ్రామాల్లో సర్వే సమయంలో ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వచ్చి వారి వివరాలను ఇస్తే ఆన్‌లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో సూచించారు.

## ఎల్‌ఓసి అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సొల్లు సాత్విక్ అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నుంచి 2లక్షల 50వేల రూపాయల ఎల్‌ఓసి మంజూరు అయ్యింది. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి వ్యక్తిగత సహాయకుడు ఈ ఎల్‌ఓసిని బాధితుని కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా బాధితుని కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయునిగా మారిన కలెక్టర్ - విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన

- రంగయ్యపల్లి, జిల్లెలపల్లిలో అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలలో తనిఖీ



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలో జిల్లెలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చిన్నారులకు పాఠాలు బోధిస్తూ ఉపాధ్యాయునిగా మారాడు. శనివారం ఇసుక రీచ్‌ల సందర్శనకు వచ్చిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష రంగయ్యపల్లి, జిల్లెలపల్లి అంగన్‌వాడీ సెంటర్లతోపాటు జిల్లెలపల్లి ప్రాథమిక పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రంలో విద్యను అందిస్తున్న తీరును కలెక్టర్ చిన్నారుల నుంచి స్వయంగా ఎ,బి,సి,డిలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారంపై ఆరా తీసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్యను, హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ శ్రీనివాస్, తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని కనగర్తి గ్రామంలో ఇసుక ట్రాక్టర్లను గ్రామస్తులు శనివారం అడ్డుకున్నారు. ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల కారణంగా మంచినీటి బావికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఇసుక ట్రాక్టర్లు రాకపోకలు కొనసాగిస్తున్న కారణంగా వాగులోని పైపు పగిలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాకుండా ఇసుక తవ్వకాలు కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని అన్నారు.

# సి. ప్రభాకర్ గ్రంథాలయంను సందర్శించిన తహసిల్దార్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని సి. ప్రభాకర్ స్మారక గ్రంథాలయాన్ని కోరుట్ల తహసిల్దార్ కిషన్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కిషన్ గ్రంథాలయంలోని రీడర్స్, డీఎస్సీ ఎగ్జామ్స్ లో ప్రిపేర్ అయ్యే వాళ్ళతో మాట్లాడి వాళ్ళ చదువుల గురించి తెలుసుకొని, తన అనుభవాన్ని వాళ్లకు వివరించారు. మంచిగా కష్టపడి చదువుకొని ఉద్యోగాలు సంపాదించుకోవాలని కోరారు. చదువుల్లో మీకు ఏవైనా పుస్తకాలు అవసరం వచ్చి ఉంటే మాకు తెలుపాలని, సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయానికి మంచి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు గ్రూపు ప్రిపేర్ అయ్యేవారికి ఉచిత క్లాసులు నిర్వహించాలని అభివృద్ధి కమిటీకి కోరారు. నా సహాయ సహకారాలతో అభివృద్ధి కమిటీకి ఏమైనా అవసరం ఉంటే నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఎమ్మార్వో అని సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయం నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధ్యక్షులు రాస భూమయ్య, గౌరవ అధ్యక్షులు చెన్న విశ్వనాథం, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి లక్ష్మణ్, ఏఐటిసి భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రామిల్ల రాంబాబు, సిపిఐ పట్టణ అధ్యక్షురాలు ఎన్నం రాధా, లైబ్రరీ కమిటీ ప్రధాన కార్యదర్శి గొడికే రాజ్ కుమార్,గ్రంథాలయ కమిటీ మెంబర్స్ సాంబార్ మహేష్, బీడీ కార్మిక సంఘం నాయకుడు ఎండి. మోలానా, స్వేచ్ఛ సాహిత్య సేవాసమితి అధ్యక్షుడు రాస భూమయ్య,జేఏసీ రాష్ట్ర నాయకుడు పేట భాస్కర్, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు మణికంఠ, మణిదీప్, బండ్ల మమత, రాస గీత, స్వర్ణ, లావణ్య, రమ్య, మనోజ్, శ్రీను, కిరణ్, తరుణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఏఐ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ప్రపంచ ప్రఖ్యాత సాఫ్ట్వేర్ దిగ్గజ సంస్థ ఐబీఎం ఇంటర్నేషనల్ బిజినెస్ మెషిన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో కోరుట్లలోని రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాలలో చదువుతున్న డిగ్రీ సెకండ్ ఇయర్, ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఏఐ టెక్నాలజీ పై రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు. .ఏఐ టెక్నాలజీలో వాడే వివిధ మాడ్యూల్స్ గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు ఐబీఎం సర్టిఫికెట్స్ కూడా ప్రధానం చేశారు. కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ భవిష్య త్తులో ఏఐ టెక్నాలజీ నేర్చుకున్న విద్యార్థులకు ఎన్నో విద్య ,ఉద్యోగ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐబీఎం సంస్థ ప్రతినిధులు మహ్మద్ షరీఫ్ ,బి ప్రతీక్ రావ్ ,జి విగ్నేష్ , మహమ్మద్ యూసఫ్, కళాశాల డైరెక్టర్లు హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, కంప్యూటర్ అధ్యాపకులు రాజ్ కుమార్, నరేందర్, శ్రీనివాస్, గంగాలక్ష్మి, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండలంలోని పాత దారాజ్ పల్లి గ్రామంలో శనివారం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, పెన్నులు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు మాట్లాడుతూ పాఠశాల లో ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఇటిక్యాల శాన్వీ పుట్టినరోజు ని పురస్కరించుకుని ఆమె తల్లిదండ్రులు ఇటిక్యాల నవీన్మోనిక లు పాఠశాల విద్యార్థులు మధ్య వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే నోట్ బుక్స్, పెన్నులను ఉచితంగా అందించి కుమార్తె శాన్వీ పుట్టినరోజు ను జరుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు భవాని, అరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మరోసారి కులగణన సర్వే చేపట్టడం హర్షణీయం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కులగణనలో పాల్గొనని కుటుంబాల కోసం మరోసారి సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుండి 28వ తేది వరకు కులగణనకు 12 రోజులు అవకాశం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు మార్చి నెల మొదటివారంలో అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి పంపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం, రిజర్వేషన్ల సాధనలో గణనీయమైన ముందడుగు అని పేర్కొన్నారు. బిసి కులగణన అనంతరం బిసి డెడికేషన్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా 42 శాతానికి రిజర్వేషన్లను పెంచడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. ఇప్పటివరకు కుల గణన సర్వేలో పాల్గొనని వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బిసి సంఘాలు, కాంగ్రెస్ కార్యకర్తలు సర్వే సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి కుటుంబాల వివరాలు నమోదు చేయించాలని, ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.

# వ్యవసాయ మోటర్ల దొంగల అరెస్ట్

**30 వ్యవసాయ మోటార్లు,30కిలోల రాగి వాయిర్ స్వాధీనం**

**జిల్లా ఎస్ పి.అశోక్ కుమార్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి, కోరుట్ల డివిజన్ పరిధిలో వ్యవసాయ మోటార్లు,పలు దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు దొంగలతో పాటు, వీరికి సహకరించిన మరొకరిని అరెస్ట్ చేసి, వీరి నుండి 30 వ్యవసాయ మోటార్లు,30 కిలోల రాగి వాయిర్ స్వాధీనం చేసుకున్నట్లు జగిత్యాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు. మెట్పల్లి పోలీస్ స్టేషన్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ వివరాలు వెల్లడించారు.మెట్ పల్లి, కోరుట్ల, డివిజన్ లోని పోలీస్ స్టేషన్ల పరిధిలో వరద కాలువ వెంబడి, వ్యవసాయ బావులలో మోటార్లను చోరీ చేస్తున్న ఇద్దరిని ఇబ్రహీంపట్నం క్రాసింగ్ వద్ద ఎస్ ఐ అనిల్ వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.వివరాల్లోకి వెళితే.. మెట్ పల్లి డిఎస్పీ రాములు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయగా..ఈ బృందానికి సిఐ నిరంజన్ రెడ్డి నేతృత్వం వహించగా.. సాంకేతిక పరిజ్ఞానం తో దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. పట్టణంలోని ఒడ్డెర కాలనీకి చెందిన కుంచెపు వెంకటేష్, నిజామాబాద్ జిల్లా ఎడపల్లి కి చెందిన సాయి కుమార్ ప్రస్తుతం మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామంలో నివాసం ఉంటున్నాడు. వీరు ఇరువురు పలు దొంగతనాలు చేస్తూ వ్యవసాయ మోటార్లను మెట్ పల్లి పట్టణానికి చెందిన స్క్రాప్ షాప్ యజమాని అబ్దుల్ ఖాదర్ కు అమ్మేవారమని తెలిపారు. దీంతో వీరు ముగ్గురు ఒక ముఠాగా ఏర్పడి.. దొంగతనాలకు పాల్పడేవారని చెప్పారు. నిందితుల వద్ద నుంచి 30 వ్యవసాయ మోటార్లు, 30 కిలోల కాపర్ వైర్, 5 వేల నగదు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. స్వాధీనం చేసుకున్న మోటార్ల విలువ దాదాపు రూ.6 లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు.కాగా నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన మెట్ పల్లి డిఎస్పీ రాములు, సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐలు కిరణ్ కుమార్, శ్రీకాంత్, అనిల్ కుమార్, రాజు,సిబ్బంది కిరణ్,సాదు, అనిల్,చైతన్య,మారుతి లను జిల్లా ఎస్పీ అభినందించారు.






# కనుల పండగగా మల్లన్న స్వామి పల్లకి మహోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణ శివారు ప్రాంతంలోని శ్రీ మల్లన్న స్వామి ఆలయం జాతర మహోత్స వాల్లో భాగంగా శనివారం మల్లన్న స్వామి పల్లకి మహోత్సవం కనుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు చేపట్టారు. ఒగ్గు కళాకారుల నృత్యాల మధ్య ముక్కెర గోపాల్ ఇంటి వద్ద నుండి ఆలయం వరకు శ్రీ మల్లన్న స్వామి పల్లకిని ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ పల్లకి సేవకు పెద్ద సంఖ్యలో మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి స్వామివారిని దర్శించుకున్నారు. జాతర మహోత్సవంలో భాగంగా ఆదివారం బోనాల కార్యక్రమం తో పాటు ఆలయంలో పట్నాలు, ఒగ్గు కళాకారుల నృత్యాలు నిర్వహించబోతున్నామని నిర్వాహకులు తెలిపారు. ఆలయ నిర్వాహకులు, భక్తులు గడేలా రాజు, ముక్కెర రాజగోపాల్, కొక్కెర శంకర్, గడేలా భూపతి, ముక్కెర చంద్ర శేఖర్, గంగారాం, అనిరుద్, ప్రవీణ్, అనిల్ లతోపాటు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగను కలిసిన మండల నాయకులు

మేడిపల్లి, ప్రభాతవార్త



భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అవార్డుకి ఎంపికైన మందకృష్ణ మాదిగను మేడిపల్లి మండల నాయకులు మర్యాదగాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలుపెరుగని వీరుడు పేదల పక్షాన పెన్నిధి...దీక్ష ధక్షుడు మందకృష్ణ మాదిగకు పద్మ శ్రీ "అవార్డు రావడం సంతోషకరమన్నారు. అవార్డు పొందిన మందకృష్ణ ను మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయెల్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు బంగారు దీపక్, మేడిపల్లి మండల ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు ధోనివల శంకర్ లు ఘనంగా సన్మానించారు.

# ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మెట్పల్లి మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల శనివారం పర్యవేక్షణలో ఇంటి పన్ను నీటి పన్ను , ట్రేడ్ లైసెన్స్, వ్యాపార ప్రకటనల పన్ను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించగలరని తెలపడం జరిగింది. ఇందులో భాగంగా శనివారం కమిషనర్ పలు వార్డులో స్పెషల్ డ్రైవ్ చేసే వారిని పర్యవేక్షణ చేయడం జరిగింది. మెట్పల్లి మున్సిపాలిటీ ఇప్పటివరకు 65 శాతం వరకు ఇంటి పన్ను వసూలు చేయడం జరిగిందని తెలిపినారు త్వరలోనే 100 పన్ను వసూలు చేస్తామని తెలిపారు. ఆర్ఐ అక్షయ్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, విజయ్, ముజీబ్, లంక లక్ష్మణ్, నవీన్,జ్యోతి, వంశీ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేయాలి

### 100 శాతం సబ్సిడీతో ఇండ్ల నిర్మాణం

### జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు.జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ శనివారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎంపీడీవో ఏంపీఓ ఏఈ, డిఈ పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు.జిల్లాలోని అర్హత ఉన్న నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలని అన్నదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల క్రింద ఇల్లు నిర్మించుకునే ప్రతి ఇంటికి 100 శాతం సబ్సిడీ క్రింద ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు. ప్రజ పాలన దరఖాస్తుల స్వీకరించబడిన వాటిని ఇందిరమ్మ యాప్ ద్వారా లబ్ధిదారుడి వివరాలు



సేకరించబడ్డాయి. గత నెల గ్రామసభలో ప్రచురితం చేయడం జరిగిందని అన్నారు ప్రభుత్వ ఆదేశాల మేరకు గత నెల 26 వ తేదీన పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయబడిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు మంజూర చేయబడినవని. ఇట్టి మంజూరు చేయబడిన ఇండ్లకు అర్హత గల లబ్ధిదారులందరికీ ఇంటి నిర్మాణం ప్రారంభించడం కోసం చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులకు కోరనైనది. ఒక్కొక్క ఇల్లు 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో తక్కువ కాకుండా ఆర్ సీ సిలు కప్పుతో ,పడకగది ,హాల్ కిచెన్ టాయిలెట్స్ ,వంటి సౌకర్యాలతో నిర్మించవలసిందిగా తెలిపారు.ఇంటి నిర్మాణం నమూనా ప్రకారం కలిగి ఉండాలి. సకాలంలో పూర్తి చేయడం కోసం మేస్త్రీలకు నిర్మాణ కూలీలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇంటి నిర్మాణం లబ్ధిదారుల సర్వే లో సూచించిన స్థలంలోని మార్క్ అవుట్ ఇవ్వాలని తెలిపారు.దశలవారీగా లబ్ధిదారులకు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుంది తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఇటువంటి అవంతరాలకు తావు లేకుండా పక్కాగా నిర్మాణ ప్రక్రియ చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టర్, బి గౌతమ్ రెడ్డి డి హౌసింగ్ డి ఈ, ప్రసాద్,ఆర్ డి రఘు వరుణ్ ఎంపీడీవోలు , ఎంపీ ఓలు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఆదాయం లెక్కింపు

*కొడిమ్యాల, ప్రభాతవార్త:*

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులు చెల్లించుకున్న మొక్కులు ఇతరంగా వేలంలో భాగంగా వచ్చిన ఆదాయం శనివారం రోజున దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ జగిత్యాల, ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకన్న ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది అన్నమయ్య సేవా సమితి కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఉండి లెక్కింపు చేశారు. 2025 సంవత్సరంకు గాను శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో టికెట్ల ద్వారా 3,92,690 రూపాయలు, వేలం ద్వారా 3,36 వేల రూపాయలు, హుండీల ద్వారా 9,85,634, మొత్తం నగదు రూపంలో 17,14,324 రూపాయలు సమకూరినట్లు, మిశ్రమ బంగారం 31 గ్రాముల 900 మిల్లి గ్రాములు, మిశ్రమ వెండి 7 కిలోల 136 గ్రాములు సమకూరినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకన్న తెలిపారు.



# విజ్ఞాన విహారయాత్రలో ఎంపీపీఎస్ బీర్పూర్ పాఠశాల విద్యార్థులు

*ప్రభాత వార్త బీర్పూర్.*

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో బుధవారం రోజు పీఎం శ్రీ పథకంలో భాగంగా ఎంపీపీ ఎస్ బీర్పూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం గారి ఆధ్వర్యంలో విజ్ఞాన విహార యాత్రకు వెళ్లినట్టు తెలిపారు. ఇందులో




భాగంగా పొలాస లో ఉన్న ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ఉన్న వాతావరణ పరిశోధన కేంద్రం, సేంద్రియ ఎరువులతో పంటలు పండే విధానం వెర్మి కంపోస్ట్ , పైపు కంపోస్టు, వివిధ రకాల యంత్రాలను మరియు వివిధ రకాల పంటలను సందర్శించడం జరిగింది అలాగే ప్రాచీన చారిత్రక కట్టడం అయినా శ్రీ పొలిస్తేశ్వర స్వామి దేవస్థానం, మరియు సహస్ర లింగాల దేవస్థానం సందర్శించడం జరిగింది. ఈ విజ్ఞాన విహారయాత్ర ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ అవగాహన చేశారు ఇందులో ప్రాచీన చారిత్రక కట్టడాలు, చరిత్ర ,సంస్కృతి గూర్చి అవగాహన చేశారు, వినడం కంటే ప్రత్యక్షంగా చూసి పరిశీలించిన ద్వారా విద్యార్థులకు జ్ఞాపకశక్తి ఎక్కువగా ఉంటుందని అలాగే ఆసక్తి పెరుగుతుందని వివరించారు. ఈ విహారయాత్రలో జుపాక సుదర్శన్ ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, ఉపాధ్యాయులు ఎం .రమాదేవి, బి. నాగరాణి, బి. స్వరూప, బి. లలిత మరియు వంట సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# భగీరథులుగా మారిన బీర్పూర్ జెడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు..

### జాతరకు వచ్చే భక్తుల దాహార్తి తీర్చేందుకు వాటర్ క్యాంప్ ఏర్పాటు.

*ప్రభాతవార్త బీర్పూర్.*

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు జాతర జరుగుతున్న వేల బీర్పూర్ గ్రామానికి చెందిన జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు జాతర బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు దాహార్తిని తీర్చేందుకు గత పది సంవత్సరాలుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీర్పూర్ పూర్వ విద్యార్థులు వాట్సాప్ గ్రూప్ తరపున ఉచిత మినరల్ వాటర్ పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.ప్రతి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా భక్తుల దాహార్తిని తీర్చడానికి జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల అంతా కలిసి భగీరథులుగా మారి వాటర్ క్యాంప్ ను ఏర్పాటు చేసి బీర్పూర్ మండల స్థానిక ఎస్సై కుమారస్వామి చేతుల మీదుగా ప్రారంభించారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు ప్రతి సంవత్సరం నీటి వసతిని ఏర్పాటు చేస్తున్న పూర్వ విద్యార్థులను ఎస్సై గారు మరియు బీర్పూర్ మండల మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజలు, అర్చకులు అభినందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమకు తోచిన విధంగా భక్తులకు సేవ చేస్తున్నామని దేవుని దర్శనార్థం గుట్ట పైకి వచ్చే భక్తులు ఎటువంటి అసౌకర్యానికి లోను కాకుండా ముఖ్యమైన నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఉన్నంతలో తమ గ్రామంలో ని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు సేవ చేయడం తమ భాగ్యంగా భావిస్తున్నామని తెలిపారు.



# జగిత్యాల వార్త



# దేశ చరిత్రలోనే శక్తివంతమైన మహిళా అహల్య భాయ్ హోల్కర్

### కేశవ్ మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ కళ్యాం స్వప్న

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

భారత దేశ చరిత్రలోనే ఒక శక్తివంతమైన మహిళా మణి రాణి అహల్య భాయ్ హోల్కర్ అని స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ ప్రాంత మహిళా ప్రముఖ్, హైదరాబాద్ కేశవ్ మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కళ్యాం స్వప్న తెలిపారు. అహల్యా బాయి హోల్కర్ త్రి శతాబ్ది జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం జగిత్యాల పట్టణంలో జరిగిన సమావేశంకు ముఖ్య వక్తగా స్వప్న హాజరయ్యారు. ఈ సందర్భంగా



జరిగిన సమావేశంలో స్వప్న మాట్లాడుతూ అహల్య భాయ్ అకుంఠిత దీక్ష తత్పరత కర్తవ్యం నిర్వహణ దూరదృష్టి సాటిలేనివి 33 ఏళ్ల తన రాజ్య పరిపాలనలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని హిందుత్వం కోసం నిలబడ్డారని పేర్కొన్నారు. దేశాలు కేవలం రాజ్య విస్తరణకు కాకుండా ఆమె సామాజిక సమరసతను నెలకొల్పడానికి ఎంతో కృషి చేసిందన్నారు. ధైర్య సాహసాలే కుల గోత్రాలు అని చెప్పిందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవిక సమితి సహకార్యవాహిక కామారపు మంజుల పాక సంధ్య ఇతర అడ్వకేట్లు, టీచర్లు గృహిణులు తదితరులు పాల్గొన్నారు.మహిళా సాధికారతకు నిలువెత్తు దర్పణం అహల్యా బాయ్ హోల్గర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాల సందర్భంగా మహిళా సమన్వయ ఆధ్వర్యంలో శనివారం జగిత్యాలలో మహిళా సమన్వయ ఆధ్వర్యంలో వివిధ శ్రేణుల వివిధ రంగాలలో స్థిరపడిన మహిళలతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవిక సమితి సహకార్యవాహిక కామారపు మంజుల, పాక సంధ్య, వీరబత్తిని కవోష్ణ, బీరెల్లి స్వప్న, నిర్మల అడ్వకేట్లు, టీచర్లు గృహిణులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిస్కరించాలని జిల్లా విద్యాధికారికి వినతి..

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా విద్యాధికారి కె. రాము గారికి టి ఏస్ యు టి ఎఫ్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు తిరుకోవెల శ్యామ్ సుందర్, డా. టి. శ్రీనివాస్ ప్రతినిధ్యం చేశారు.కార్యక్రమంలో భాగంగా కుల గణన సర్వేలో సెలవులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలని, గత వేసవి సెలవులలో ఎన్నికల విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని,ఎన్నికల విధులు సీనియారిటీ ఆధారంగా కేటాయించాలని,6నెలలలోపు రిటైర్మెంట్ అయ్యేవారికి, గర్భిణీలకు, దీర్ఘకాలిక రోగులకు ఎన్నికల విధులనుండి మినహాయించలని తెలిపారు.

# సబ్ జూనియర్స్ బేస్ బాల్ ఎంపిక పోటీలు.

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

జగిత్యాల జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అద్వర్యంలో 17022025 సోమవారము రోజున ప్రజ్ఞ ఇంగ్లిషు మిడియం హైస్కూల్ నందు సబ్ జూనియర్స్ స్థాయి బేస్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహించబడును. ఇట్టి పోటీలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న క్రీడాకారులు సోమవారం ఉదయం 10 గంటల లోపు ఆధార్ కార్డు మరియు క్రీడా దుస్తులతో హాజరు కాగలరు. ఇట్టి క్రీడాకారుల యొక్క వయస్సు 01012010 నుండి 31122012 మద్యలో జన్మించిన వాళ్ళు మాత్రమే అర్హులు అని జగిత్యాల జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, కొప్పుల గంగాధర్ తెలిపారు. ఏదైనా సమాచార నిమత్తం 7306224589 నంబర్ కు కాల్ చేయవలసిందిగా కోరారు.

# నాగపూర్‌లో ఎబికెఎంఎస్ 19వ త్రైవార్షిక జాతీయ మహాసభలు

**పాల్గొన్న సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య**

**సభల్లో చేసిన పలు తీర్మాణాలను వెల్లడిరచిన సత్తయ్య**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ (ఎబికెఎంఎస్ బిఎంఎస్) 19వ త్రైవార్షిక జాతీయ మహాసభలు ఈ నెల 12, 13న నాగపూర్‌లో జరిగాయి. బిఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సురేంద్ర కుమార్ పాండే, బొగ్గు గనుల శాఖ ఇన్‌చార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డిలు పాల్గొన్న ఈ సమావేశంలో బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య పాల్గొన్నారు. ఈ మహాసభల్లో దేశంలోని 10 బొగ్గు సంస్థలు సిఎంపిడిఐఎల్, నైవేలి నుండి 800 మంది ప్రతినిధులు హాజరు కాగా, సభలో పలు తీర్మానాలు ఆమోదించారు. ఇందులో ప్రధానంగా చేసిన పలు తీర్మాణాలపై సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కార్యాలయం ప్రక్షాళన చేయాలని, కార్మికులందరికీ ఆన్ లైన్ సేవలు అందించాలని, బొగ్గు గనులలో దినదినం పర్మనెంట్ కార్మికులు తగ్గించి ఉత్పత్తి పెంచుతు కాంట్రాక్ట్ కార్మికుల చేత వెట్టిచాకిరి చేయిస్తూ కనీస సౌకర్యాలు, వేతన సామాజిక భద్రతపై ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదని, కనీస వేతనం అందరికీ హైపవర్ కమిటీ వేతనం చెల్లించి, గ్రాడ్యూటీ, పెన్షన్, సిఎంపిఎఫ్, ఈఎస్ఐ, పిఎంఇ, సామాజిక భద్రత కల్పించాలని తీర్మాణించినట్లు తెలిపారు. అదేవిధంగా బొగ్గు గనులలో తరచూ జరుగుతున్న ప్రమాదాలపై సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారని, కేంద్ర బొగ్గు గనుల కార్యదర్శి నిర్దేశించిన ప్రకారం జీరో యాక్సిడెంట్ పొటెన్షియల్ తీసుకురావాలని, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సామాజిక భద్రత కింద వరిష్ఠ ప్రజలకు రూపాయలు 4వేల పెన్షన్ ఇస్తుందని, బొగ్గు గని కార్మికుల కాంట్రిబ్యూటెడ్ పెన్షన్ కింద రూ.1000 కనీసం చెల్లించుట సోషల్ అండ్ అన్ జస్టిస్ కాబట్టి కనీస పెన్షన్ రూపాయలు 10,000 చెల్లించాలని, పెన్షన్‌కు వైద్య సదుపాయాలు, ఎం ప్యానల్ హాస్పిటల్స్ ఎక్కువ పెంచాలని తీర్మాణించినట్లు పేర్కొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## మృతుల కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి

*ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :*



మండల కేంద్రానికి చెందిన ఇద్దరు ఇటీవల మృతి చెందగా సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల కేంద్రంకు చెందిన ముక్కెర శ్రీనివాస్ తల్లి, అలాగే తోట ముత్తన్న లు ఇటీవల మృతిచెందగా, జువ్వాడి కృష్ణారావు ఇరువురి స్వగృహాల్లో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఏ ఎం సి వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దూదిగామ్ గంగాధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పిరి అశోక్, రెబ్బటి రాజశేఖర్, బర్కం మనోజ్, మధు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## సింగరేణి బిసి ఎంప్లాయీస్ అసోసియేషన్ సమావేశం

**సమావేశంలో పలు తీర్మాణాలు**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



సింగరేణి బిసి ఎంప్లాయీస్ అసోసియేషన్ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో పలు తీర్మాణాలు చేశారు. బిసి కుల గణన రీ సర్వే చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి బిసి ఎంప్లాయీస్ అసోసియేషన్ తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తూ పూర్తి మద్ధతు తెలుపుతూ, కృతజ్ఞతలు తెలియజేస్తూ త్వరలో బస్ యాత్రతో సిఅండ్ఎండి బలరాంతో కలిసి సిఎం రేవంత్ రెడ్డిని కలిసేందుకు తీర్మాణం చేశారు. అదేవిధంగా కొత్తగూడెంలో బిసి అసోసియేషన్ కోసం క్వార్టర్ అలాట్ చేయడం, బిసి వర్గాలకు చెందిన వారిని నూతన డైరెక్టర్లుగా నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ తీర్మాణించారు. అన్ని ఏరియాలలో బిసి అసోసియేషన్ కార్యాలయ నిర్వహణ కోసం క్వార్టర్‌లు అలాట్ చేయడం, అన్ని ఏరియాలకి లైజన్ ఆఫీసర్లను నియమించాలని కోరుతూ తీర్మాణించారు. అదేవిధంగా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం త్వరలో ఓసిపి 5లో జరుగుతుందని తెలిపారు. సింగరేణి బిసి ఎంప్లాయిస్ అందరూ సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత పెంచే దిశగా కంపెనీ అభివృద్ధి కొరకు పని చేస్తామని ప్రతిజ్ఞ చేస్తూ తీర్మాణించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అడ్వైజర్ చిలుక శ్రీనివాస్, ప్రెసిడెంట్ పూస వసంత్ కుమార్, జనరల్ సెక్రటరీ దేవాచారి, ట్రెజరర్ దేవులపల్లి రాజేందర్ తదితరులున్నారు.

## రామగుండం సిపి స్థల పరిశీలన

*పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.*



పోలీస్ సిబ్బంది వెల్ఫేర్‌లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం వెళ్లే రహదారి ప్రాంతంలో క్యాంటీన్, వెల్ఫేర్ షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పోలీసు అధికారులతో కలిసి శనివారం స్థల పరిశీలన చేశారు. సిపి వెంట అడిషనల్ డిసిపి సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, ఆర్ఐ సంపత్ తదితరులున్నారు.

## సమష్టి కృషితోనే లక్ష్యం సాధన సాధ్యం

**డెరెక్టర్ ఆపరేషన్స్ ఎల్‌వి.సూర్యనారాయణ**

**సిహెచ్‌పి 1ను సందర్శించిన డెరెక్టర్**


*గోదావరిఖని, ప్రభాతవార్త.*



ఉద్యోగులందరి సమష్టి కృషితోనే సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధన సాధ్యమని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్‌వి.సూర్యనారాయణ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె సిహెచ్‌పి 1ను శనివారం డైరెక్టర్ సందర్శించారు. నూతనంగా డైరెక్టర్‌గా నియమితులై ఆర్జీ 1 ఏరియాకు వచ్చిన ఎల్‌వి.సూర్యనారాయణకు ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, జిఎం క్వాలిటీ రామగుండం రీజియన్ డి.వైద్య, ఎస్ఓటూజిఎం గోపాల్ సింగ్, పిఈ జిడికె సిఎం పి.రమేష్, డివై ఎస్ఇ హరీష్ కుమార్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మొక్కను అందజేసి, శాలువా కప్పి సత్కరించారు. జిడికె 1 సిహెచ్‌పి బొగ్గు రవాణా వివరాలను డైరెక్టర్‌కు తెలియజేశారు. అనంతరం డైరెక్టర్ సిహెచ్‌పిలోని సి 1, 2, 3 పని ప్రదేశాలను తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ రక్షణతో బొగ్గు ఉత్పత్తి, రవాణా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు బండి మల్లేశం, బుడిమ సమ్మయ్య, కె.లక్ష్మయ్య, ఐఎన్‌టియుసి నాయకులు బత్తుల పోచయ్య, మల్లికార్జున స్వామి, పుట్ట రమేష్, దామోదర్ తదితరులున్నారు.

## ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన 6 గ్యారంటీల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఛలో హైదరాబాద్‌కు సంబంధించిన పోస్టర్లను ఎన్టీపీసీ సోలార్ ప్లాంట్ వద్ద నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్ హామీల అమలుకు పోరాటం తప్ప మరో మార్గం లేదని, అందుకే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఆర్.రాయమల్లు, ఎం.రమేష్, ఎం.కుమార్, అజయ్, విజయ్, శ్రీనివాస్, బాలరాజు తదితరులున్నారు.

## పాత్రికేయునికి రూ.10వేల ఆర్థిక సహాయం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



గోదావరిఖనికి చెందిన పాత్రికేయుడు ఆకునూరి రమేష్ తల్లిదండ్రులు లక్ష్మి దుర్గయ్య ఒకే వారంలో అనారోగ్యంతో మరణించగా, శనివారం విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వ్యాళ్ల హరీష్ రెడ్డి ద్వారా రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. పాత్రికేయుడు ఆకునూరి రమేష్‌కు వారి స్వగ్రామం మానకొండూరు మండలం కొండపల్కలకు ఫౌండేషన్ సభ్యులు శనివారం వెళ్లి ఈ ఆర్థిక సహాయం అందజేశారు. ముందుగా మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించి, పాత్రికేయుడు ఆకునూరి రమేష్‌ను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఫౌండేషన్ ప్రతినిధి సిగిరి రాము, గోదావరిఖని ప్రెస్ క్లబ్ అనుబంధ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వైరం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి మామిడి సత్యనారాయణ, మిక్కిలినేని శ్రీనివాస్, ఎ.కుమార్, ఎ.కృష్ణ, తిరుపతి రెడ్డి, మధూకర్, శ్రీమాన్, పాల్గొన్నారు.

## కరాటే, మార్షల్ ఆర్ట్స్‌లో మహిళా ఉద్యోగులకు శిక్షణ

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిలో మహిళా ఉద్యోగులకు స్వీయ రక్షణ కోసం కరాటే, మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తరగతులను శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఓటూజిఎం గోపాల్ సింగ్ హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఓటూజిఎం మాట్లాడుతూ 11వ గనిలో 27 మంది మహిళ ఉద్యోగులు భూగర్భ గనిలో, వివిధ హోదాలో పని చేస్తున్నారని, పని చేసే స్థలంలో వీరు మానసిక ఒత్తిడికి గురి కాకుండా అన్ని రంగాలలో ముందు ఉండడానికి స్వీయ రక్షణ ఎంతో అవసరమని, మహిళలు అని రంగాలలో ముందుండే విధంగా తీర్చిదిద్దే ఉద్దేశ్యంతో వారిలో మానసిక, శారీరక దారుఢ్యం పెంపొందించుటకు ఇది ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ చిలుక శ్రీనివాస్, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, మేనేజర్ బి.మల్లేశం, సేఫ్టీ అధికారి మెరుపురి మల్లేష్, ఫిట్ సెక్రటరీ సుదముల రాజు, సంక్షేమ అధికారి రవీందర్, కుంగ్ ఫూ మాస్టర్లు రాజేశం, రాములు పాల్గొన్నారు.

# నిరుద్యోగ పట్టభద్రులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది

**నిరుద్యోగ భృతి ఇవ్వనోళ్లు పట్టభద్రుల సమస్యలు పరిష్కరిస్తారా...?**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మెల్సీ ఇంచార్జ్ ఎన్వి సుభాష్**

**సిరిసిల్ల టౌన్. ప్రభాతవార్త** నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందనిరాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మెల్సీ ఇంచార్జ్ ఎన్వి సుభాష్ అన్నారు. సిరిసిల్లలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నెల నిరుద్యోగ భృతి కింద రూ.4000 ఇస్తామని నిరుద్యోగుల ఓట్లు దండుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతుందని , ఒక్కో నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ. 56000 బాకీ పడిందన్నారు. పట్టభద్రులకు ఎలాంటి ఉపాధి చూపెట్టకుండా, నిరుద్యోగ భృతి కూడా ఇవ్వని కాంగ్రెస్ సర్కార్ పట్ల పట్టభద్రులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నా రన్నారు.నిరుద్యోగ పట్టభద్రులను మోసం చేసిన కాంగ్రెస్ కు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.విద్యార్థుల, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడింది కేవలం బిజెపి యే అన్నారు. అందుకే జరగబోయే ఎన్నికల్లో బిజెపి గ్రాడ్యుయేట్స్ , టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్యలను భారీ మెజారిటీతో



గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో నియోజకవర్గం ఇంచార్జ్ బాసా సత్యనారాయణ .బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి ,పార్లమెంట్ కోకన్వీనర్ ఆడెపు రవీందర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి సిరిసిల్ల ఉపాధ్యక్షుడు శీలం రాజు సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ వివిధ మండలాల అధ్యక్షులు మరియు వివిధ మోర్చాల అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

**మండలంలోని ప్రతి గ్రామంలో పూజలు, ఊరేగింపులు, అన్నదాన కార్యక్రమలు,,,**

**ఉత్సవాలలో పాల్గొన్న మండల ప్రజాప్రతినిధులు,,,**

**వీర్నపల్లి ప్రభాత వార్త** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని పది గిరిజన గ్రామలలో శనివారం రోజు శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను గిరిజన ప్రజలు ఘనంగా నిర్వహించడం జరిగింది ప్రతి గ్రామంలో హోమలు పూజలు, ఊరేగింపులు ర్యాలీలు తీసి అన్నదాన కార్యక్రమలు నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని బాబాయి చెరువు తండా గ్రామంలో జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలను ఉద్దేశించి మాజీ వ్యసాయం మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ ముందుగా మండల గిరిజన ప్రజలకు జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ బంజారాల ఆరాధ్య దైవం సంఘ



సంస్కర్త గిరిజన ప్రజల ఉన్నతికి అభ్యున్నతికి కృషి చేసిన ఆధ్యాత్మిక గురువు మార్గదర్శి శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో రాజు మహారాజ్, దర్శింగ్ మహారాజ్ దేవాలయ కమిటీ అధ్యక్షులు గజన్ లాల్ నాయక్, మాజీ సర్పంచ్ భూక్యా లక్ష్మి ఉక్ల నాయక్, గ్రామ పెద్దలు అజ్మీర గోవింద్, భూక్య ప్రకాష్, భూక్యా సంతోష్, అజ్మీరా రాజు, ఫీల్డ్ అస్టెంట్ రాజు, తండా పెద్ద మనిషి నునవత్ రాజు నాయక్, కారోబార్ భూక్య ఉక్ల నాయక్, బానోత్ గోపాల్ గ్రామ యువతి యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కెసిఆర్ నగర్ ప్రజలకు ఓటు హక్కు కల్పించాలి

**బిజెపి మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు..ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత..**

**తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త..**తంగళ్ళపల్లి మండలం లోని కెసిఆర్ నగర్ ప్రజలకు స్థానిక సంస్థలలో ఓటు హక్కు కల్పించే విధంగా, ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కు బిజెపి నేతలు వినతి పత్రం అంద జేశారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు మాట్లాడుతూ 3000 పై చిలుకు జనాభా ఉన్నటువంటి కేసీఆర్ నగర్ ను గ్రామ పంచాయతీ చేయడంలో అంతరాయం ఏంటని ప్రశ్నించారు.భారత రాజ్యాంగం కల్పించినటువంటి ఓటు హక్కును కాలనీవాసులందరూ వినియోగించుకునేలా చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో



బిజెపి మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు,ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు,మండల ఉపాధ్యక్షులు సిలివేరీ ప్రశాంత్,తంగళ్ళపల్లి మండలం ఓబిసి మోర్చా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్,కాలనీ భూత్ అధ్యక్షులు కటకం మధుసూదన్,అట్టిపాముల గణేష్ తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి

**ఆటో యూనియన్ కార్మికులకు బీమా పత్రాలు పంపిణీ**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ప్రతి ఒక్క ఆటో యూనియన్ కార్మికుడు రోడ్డు



భద్రత ప్రమాణాలు పాటించాలని ఎస్సై శ్రీకాంత్ పిలుపునిచ్చారు. మీ భద్రతే మా బాధ్యత లో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంలో శనివార ము అభయ ఇన్సూరెన్స్ ద్వారా పలువురు ఆటో కార్మికులకు భీమా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో కార్మికుడు రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించి ప్రమాదాలు జరగ కుండా నివారించాలని కోరారు. రోడ్డు భద్రతపై పాటించవలసిన పలు సూచనలు సలహాలు వారికి వివరించారు. కార్యక్రమంలో ఆదర్శ ఆటో యూని యన్ అధ్యక్షులు ఇబాదుల్లా ఖాన్, ఉపాధ్యక్షులు గుడి కాడి మహేష్, కార్యదర్శి శంకర్, ముజీబ్, స్వామి, రాజారాం, భూమయ్య, రమేష్, రవి నాయక్, చంద్రములతో పాటు పలువురు ఆటో కార్మికులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు శనివారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండల పరిధిలోని జగదాంబ తండాలో సేవాలాల్ చిత్రపటానికి పలు వురు పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను పలువురు కొని యాడారు. జయంతి వేడుకలు పురస్కరించుకొని మండల కేంద్రంలో దారి పొడవునా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వేడుకలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ ధర్మం గొప్పతనాన్ని బంజారాలకు తెలియచెప్పిన సేవాలాల్ మహారాజ్ గొప్ప మహోన్నత వ్యక్తని అన్నారు. ఆయన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బంజారా నాయకులు అజ్మీర భాస్కర్, విట్టల్ నాయక్, బాల్ నాయక్, ప్రశాంత్ నాయక్,దేవ నాయక్‌లతోపాటు పలువురుపెద్దఎత్తున పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త



## యువత మేలుకో

**సిరిసిల్ల వైద్య కళాశాల ఎంబిబిఎస్ ఫస్టియర్ విద్యార్థుల ఫ్లాష్ మాబ్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త** యువత మేలుకో అంటూ సిరిసిల్ల వైద్య కళాశాల ఎంబిబిఎస్ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ కార్యక్రమాన్ని సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం ఉదయం నిర్వహించారు.ఈ సందర్భంగా యువత చెడు వ్యసనాలకు వెళ్లకుండా మంచి మార్గంలో వెళ్తూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అందరికీ స్ఫూర్తినిచ్చారు. కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ,. టౌన్ సీఐ కృష్ణ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ నాగార్జున చక్రవర్తి, ఎంబిబిఎస్ ఫస్ట్ ఇయర్ సెకండియర్ స్టూడెంట్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ఇసుక రవాణాపై నిరంతరం నిఘా పెట్టాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త** జిల్లాలో ఇసుక రవాణాపై నిరంతరం నిఘా పెట్టాలని ఆర్డీవోలు, తహసీల్దార్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇసుక రవాణాపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలో అనుమతి ఉన్న ఇసుక రీచ్ ల నుంచి మాత్రమే తరలించాలని, వే బిల్, డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. అనుమతి లేని వాగుల నుంచి ఇసుక తరలించకుండా నిఘా పెట్టాలని సూచిం చారు. ప్రభుత్వ పథకాలు, ఇతర అవసరాలకు ఇసుక అవసరం ఉంటుం దని తెలిపారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై కేసులు పెట్టాలని,ఆయా చోట్ల ఇసుక అక్రమంగా తరలించకుండా కందకాలు తవ్వించా లని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవోరాధాభాయ్,వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ సంఘానికి కుర్చీల వితరణ

**ప్రభాతవార్త ,ఇల్లంతకుంట** మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘానికి గ్రామ యువకుడు శనివారం కుర్చీలు వితరణ చేశాడు. గ్రామానికి చెందిన కేతిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి తనవంతు సహాయంగా సంఘం అభివృద్ధికి పాటుపడుతూ దాదాపు 10 వేల రూపాయల విలువ గల 16 కుర్చీలు , రెండు ఫ్యాన్ లు ,ఒక కార్పెట్ సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని పేర్కొన్నారు . నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీ అధ్యక్షులు పసుల నరేష్ కు మరియు సంఘ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గన్నేరం నర్సయ్య , కోలాపురం మహేశ్ , కేతిరెడ్డి శరత్ రెడ్డి , సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికే పట్టంగట్టాలి

## పట్టభద్రులకు మానకొండూర్ ఎమ్మెల్యే పిలుపు.

తిమ్మాపూర్, వార్త:

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికే అఖండ మెజార్టీతో గెలిపించాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీశ్రేణులకు,పట్టభద్రులకు పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేందర్ రెడ్డి తరఫున ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం తిమ్మాపూర్ మండలం అల్గునూరులోని లక్ష్మినర్సింహా కన్వెన్షన్ లో పట్టభద్రుల దశదిశ పేరిట నిర్వహించిన మానకొండూర్ నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పరిచయం అక్కర లేని వ్యక్తి అని, కష్టపడి ఎదిగిన ఆయన విద్యారంగానికి అందించిన సేవలు శ్లాఘనీయన్నారు. విద్యాసంస్థలను స్థాపించిన నరేదంర్ రెడ్డి పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడమే కాకుండా తమ సంస్థల్లో 5వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. విద్యారంగ సమస్యలే కాకుండా పట్టభద్రుల సమస్యలను తెలిసిన నరేందర్ రెడ్డిని గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ అండదండలతో పట్టభద్రుల సమస్యలను తీర్చగలుగుతారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నరేందర్ రెడ్డిని గెలుపించుకోవాల్సిన బాధ్యత పట్టభద్రులపైననే ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. పట్టభద్రులు విజ్ఞతను ప్రదర్శించాలి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే విషయంలో పట్టభద్రులు ఆత్మపరిశీలన చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ కోరారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన విషయాన్ని పట్టభద్రులు గుర్తించుకోవాలని కోరారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కల్పనపై నిరంతరం శ్రమిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాల్సిన బాధ్యత విద్యావంతులైన నిరుద్యోగులు, పట్టభద్రులపైన ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి ఎన్నో మంచి పనులు చేసిందని, రెండు లక్షల రుణమాఫీని 90 శాతం మందికి వర్తింపజేసిందని, వివిధ సాంకేతిక కారణాలతో 2లక్షల రుణమాఫీ పొందని పదిశాతం మందితో ప్రతిపక్షాలు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయిస్తున్నారని ఎమ్మెల్యే కవ్వంపల్లి దుయ్యబట్టారు. గెలుపు కోసం కసిగా పని చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేనప్పుడే గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టి.జీవన్ రెడ్డిని గెలిపించుకున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గుర్తు చేశారు. అప్పుడే ఎమ్మెల్సీని గెలిపించుకున్న మనం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నవేళ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవడం కష్టమా అని ఆయన ప్రశ్నించారు. అయితే అతి నమ్మకం పనికి రాదని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా కసిగా పని చేసి అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కులమతాల పేరిట ఓట్లకు గాలం... ఎన్నికల సమయంలో కులమతాల పేరుతో ఓట్లు దండుకునేందుకు కొన్ని పార్టీలు, కొన్ని శక్తులు కుట్రపన్నుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. ఇలాంటి తరుణంలో మరింత అప్రమత్తతో వ్యవహరిస్తూ కుట్రలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఓ పట్టభద్రుల ఎమెల్సీ అభ్యర్థి దేవుళ్ల పేరుతో ఓట్లు అడుగుతున్నారని, పట్టభద్రులు, మేధావులు ఆలోచించాలన్నారు. కుల,మతాల పేరిట ఓట్లు అడగటం సహేతుకం కాదని, కులమతాలకు అతీతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అద్భుతంగా పాలన సాగిస్తున్నారని, ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 55వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం మరింత మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు వీలుగా మెగా డీఎస్సీ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నదని ఆయన చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే విద్యారంగ అభివృద్ధికి, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటుపడతానన్నారు. అంతే కాకుండా జాతీయ విద్యాసంస్థలను తీసుకు రావడానికి ఆయన హామీ ఇచ్చారు. సామాజిక మాధ్యమాల్లో తనపై తప్పుడు ప్రచారాలు చేయించడానికి ప్రత్యర్థులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఎదుగుతున్న వ్యక్తిని లాగేయాలనే ప్రయత్నంలో భాగమే ఈ తప్పుడు ప్రచారాలని ఆయన పేర్కొన్నారు. పట్టభద్రులు వాస్తవాలు గ్రహించి విజ్ఞతను ప్రదర్శించాలని, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నరేందర్ రెడ్డి పట్టభద్రులను కోరారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి (తిమ్మాపూర్), నందగిరి రవీంద్రచారి (మానకొండూర్), గోపగోని బస్వాగౌడ్, ముస్కు ఉపేందర్ రెడ్డి (గన్నేరువరం), ముక్కిస రత్నాకర్ రెడ్డి (బెజ్జంకి), బి.రాఘవరెడ్డి (ఇల్లంతకుంట), మార్కెట్ కమిటీ చైర్మన్లు పులి కృష్ణ (బెజ్జంకి), మర్రి ఓదెలు యాదవ్ (మానకొండూర్), ఐరెడ్డి చైతన్యమహేందర్ రెడ్డి (ఇల్లంతకుంట), నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అట్ల అనిల్ కుమార్, మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కవ్వ పద్మ, అల్గునూరు డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సత్తా చాటిన గాయత్రి విద్యార్థులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు ఇటీవల నిర్వహించిన ఒలింపియాడ్‌లో పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌కి చెందిన విద్యార్థులు సత్తా చాటారు. భూక్యా జశ్వంత్ (4వ తరగతి) స్టేట్ 5వ ర్యాంక్, భావన, ఆద్య (4వ తరగతి)లు జిల్లా 2వ ర్యాంక్‌లు, జంగపల్లి సాత్విక (8వ తరగతి), ఎ.సాత్విక్ తేజ (6వ తరగతి)లు జిల్లా కన్సోలేషన్ బహుమతులు సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల చ్కైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, ఎసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా వీరికి అవార్డులు ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేటి కాలంలో ప్రతి విద్యార్థి ఒక ఉన్నత స్థానంలో నిలవాలంటే సంబంధిత పోటీ పరీక్షలు రాయాల్సిన అవసరం ఉందన్నారు. అందువల్ల విద్యార్థులను భవిష్యత్‌లో రాబోయే పోటీ పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించి, వారిలో ఆత్మ విశ్వాసం నింపే ఆలోచనతో పలు రకాల ఒలింపియాడ్ పరీక్షలు రాసేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ సంవత్సరం ఇలా పలువురు విద్యార్థులు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు సాధించడం ఒక ఆనవాయితీగా మారిందన్నారు. అవార్డులు అందుకున్న విద్యార్థులను, విద్యార్థులను ప్రోత్సహించి, ఉత్తమ ర్యాంకులు సాధించేలా కృషి చేసిన మ్యాథ్స్ టీచర్ రజియుద్దీన్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆరోగ్యం ఉంటేనే చదువుల్లో రాణించగలరు

### కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త.

విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులు, క్రీడల్లో రాణించగలరని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గోదావరిఖనిలోని స్థానిక మార్కండేయ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నిర్వహించిన స్కూల్ క్లినిక్‌లో స్టూడెంట్స్‌కు టీం ఆఫ్ డాక్టర్ సమక్షంలో ఇటీవల హెల్త్ చెకప్ చేశారు. విద్యార్థులకు హెల్త్ చెకప్‌కు సంబంధించిన రిపోర్ట్స్‌ను కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శనివారం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం చేయాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు. ప్రతిరోజు వ్యాయామం చేసి ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే ఆరోగ్యంగా, శారీరక దృఢత్వంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ రామకృష్ణ, సత్యనారాయణ, శైలజ, రాజిరెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.



## ప్రతి మొక్కను కాపాడడం మన బాధ్యమండల విద్యాధికారి లక్ష్మినారాయణ

శంకరపట్నం, ప్రభాతవా

పర్యావరణ కోసం మొక్కలను కాపాడడం మన బాధ్యత అని మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ అన్నారు. శంకరపట్నం మండలం తాడికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు, పర్యావరణ లో భాగంగా ప్రతి మొక్కను కాపాడి భావితరాలకు ప్రాణవాయువును అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణం కాపాడాలన్నారు. సి జి ఆర్ సంస్థకు మీరందరూ భాగస్వాములై ప్రకృతిని,భూమాతను కాపాడుటలో భాగస్వాములై పర్యావరణం కొరకు సైనికులుగా పనిచేయడం అభినందనీయమన్నారు. మట్టి,గాలి, నీరు, కలుషితం కాకుండా చూడాలని ఇవి లేకపోతే మానవుని మనుగడ లేదని, ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ, నీటి నిల్వచేయడం వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు.అనంతరం పుడమి నాయకులను ఎన్నుకొని బాడ్జి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సి జి ఆర్ ప్రోగ్రాం ఆఫీసర్ నగేష్,సిజిఆర్ జిల్లా బాధ్యులు మామిడి శంకర్, మెంటార్ టీచర్ శ్రీనివాస్, ఉపాధ్యాయబృందం, స్కూల్ ఎర్త్ లీడర్లు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

శంకరపట్నం, ప్రభాతవా

త్తాటిచెట్టు పైనుండి జారి పడటంతో గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన కరీంపేట గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే



కరీంపేట గ్రామానికి చెందిన గీతకార్మికుడు గుర్రం వీరస్వామి శనివారం సాయంత్రం కళ్ళు గీసేందుకు తాటిచెట్టు ఎక్కి కళ్ళు గీసే క్రమంలో కాళ్ళకు ఉన్న గుజి ఊడి పోవడంతో పట్టు కోల్పోయి చెట్టుపై నుండి అదుపుతప్పి జారుకుంటూ మధ్యలో వచ్చి ఆగడంతో అటుగా వచ్చిన గ్రామస్థులు గమనించి కిందకు దించారు. నోటి దంతాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలు అయినాయి. చికిత్స నిమిత్తం కరీంనగర్ హాస్పిటల్ కి తరలించారు.

## వ్యర్థ పదార్థాలు వేయడం అడ్డుకున్న పంచాయతీ కార్యదర్శి

ప్రభాతవార్త ఎలిగేడు

సుల్తానాబాద్ నుండి చెత్తాచెదారం కోళ్ల వ్యక్తపదార్థాలు రావులపల్లి శివారులో డంపు చేయడం వల్ల రోడ్డు వెంట పోయే వాహనదారులకు ప్రజలకు దుర్వాసన వస్తుందని రాముల పల్లె గ్రామస్తులు కార్యదర్శి రాచర్ల హరిబాబు దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి సుల్తానాబాద్



మున్సిపాలిటీ ట్రాక్టర్ను అడ్డుకున్నట్లు తెలిపారు రాముల పల్లె శివారులో వ్యర్థ పదార్థాలు చెత్తాచెదారం వేస్తే గ్రామపంచాయతీ ద్వారా చర్యలు తీసుకుంటామని వారికి తెలియజేశాడు

## పారమితలో ఘనంగా జాతీయ ఆవిష్కరణ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కొత్తపల్లి మండలం పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో జాతీయ ఆవిష్కరణ దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా శనివారం జరుపుకున్నారు. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వంలో పాఠశాలలో స్థాపించబడిన స్కూల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఈ వేడుకను నిర్వహించింది. పాఠశాల విద్యార్థులలో సృజనాత్మక ఆలోచన, డిజైన్ ఆలోచన, ఆవిష్కరణ, ఆదర్శం వ్యవస్థాపక మనస్తత్వాన్ని ప్రోత్సహించడం




పాఠశాల ఆవిష్కరణ మండలిని స్థాపించడం ప్రధాన లక్ష్యాలు. పాఠశాల విద్యార్థులలో కొత్త ఆలోచనలను రేకెత్తించడం,ఆవిష్కరణ సంస్కృతిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమంలో అనేక కార్యకలాపాలు నిర్వహించినట్లు పాఠశాల ఆవిష్కరణ మండలి కన్వీనర్ లలిత్ మోహన్ సాహు తెలిపారు. విద్యార్థులు నూతనంగా ఆలోచించడానికి వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి కొత్త మార్గాలను అన్వేషించడానికి వివిధరకాలైన పోటీలను నిర్వహించారు. విద్యార్థులు పోస్టర్ తయారీ, ప్రోటోటైప్ నిర్మాణం, ప్రయోగాత్మక రూపకల్పన వంటి వివిధ పోటీలలో చురుకుగా పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు డైరెక్టర్ హనుమంత రావు ప్రశంసాపత్రాలను అందజేశారు.పాఠశాల ఆవిష్కరణ మండలి ఆధ్వర్యంలో పాఠశాలలో ఆవిష్కరణ సంస్కృతిని ప్రోత్సహించడానికి, ఆవిష్కరణలకు అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించడంలో పారమిత దశాబ్ద కాలంగా పాఠశాల విద్యార్థులను ప్రేరేపించడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. పారమిత విద్యార్థులు గతంలో తమ ఆవిష్కరణల ద్వారా వివిధ జాతీయ, అంతర్జాతీయ సైన్స్ ప్రదర్శనలలో పాల్గొని అవార్డులు సాధించారని పారమిత పాఠశాలల చైర్మన్ డా++ ఇ.ప్రసాద్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన,అనూకర్ రావు,రశ్మిత, రమణ, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రిన్సిపాల్స్ గోపీకృష్ణ, పాఠశాల ఆవిష్కరణ మండలి కన్వీనర్ లలిత్ మోహన్ సాహు, సమన్వయకర్తలు రవీంద్ర పాత్రో, భవాని,నాగరాజు, రాము, ఉపాధ్యాయులు అనిల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ ల పదవీ కాలం పొడగింపు..

**ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం..**

**మానకొండూర్ సొసైటీ అధ్యక్షుడు నల్ల గోవిందరెడ్డి..**

**మానకొండూర్ సొసైటీ అధ్యక్షుడు నల్ల గోవిందరెడ్డి..**

మానకొండూర్, ప్రభాతవార్త :

సహకార సంఘాలు (పీఏసీఎస్) పాలక వర్గం పదవీ కాలాన్ని ప్రభుత్వం 6 నెలలు పొడగిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల సంఘ సభ్యులు, పాలకవర్గం హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మానకొండూరు సొసైటీ అధ్యక్షుడు నల్ల గోవిందరెడ్డి శనివారం తెలిపారు. సహకార సంఘం పాలక వర్గాల పదవీ కాలం పొడగింపుకు ప్రత్యేక చొరవ తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో రైతులకు మరింత సేవలందిస్తూ, సంఘాన్ని బలోపేతం కోసం కృషి చేస్తామని నల్ల గోవిందరెడ్డి తెలిపారు.

## పదవీ కాలం పొడగింపు పట్ల సింగిల్ విండో పాలకవర్గం హర్షం

**సీఎంకు ధన్యవాదాలు తెలిపిన చైర్మన్ జంగ వెంకటరమణా రెడ్డి**

చిగురుమామిడి, ప్రభాత వార్త

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్)పాలక వర్గాల పదవీ కాలాన్ని ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల చిగురుమామిడి సింగిల్ విండో పాలకవర్గ సభ్యులు శనివారం రోజున ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తమ పాలక వర్గాల పదవీ కాలం పొడగింపుకు నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, ఇట్టి నిర్ణయానికి ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చైర్మన్ జంగ వెంకటరమణా రెడ్డి తెలిపారు.



హర్షం వ్యక్తం చేసిన వారిలో అధ్యక్షులు,పాలకవర్గ సభ్యులు సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్లు ముద్రకోల రాజయ్య, చిటుమల్ల శ్రీనివాస్,వాడ శ్రీధర్ రెడ్డి,బండి లక్ష్మి,తాళ్లపల్లి తిరుపతి, పోతరవేని శ్రీనివాస్, కూతురు రవీందర్ రెడ్డి, అందె స్వామి,పేరాల లక్ష్మి, మాచమల్ల లక్ష్మి లు ఉన్నారు.

## డైరెక్టర్ అంజిత్ రావు కు సన్మానం..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన మానకొండూరు సొసైటీ డైరెక్టర్ వాల అంజిత్ రావు కు గ్రామ నాయకులు శనివారం పూలమాల



శాలువాతో ఘనంగా సన్మానం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం పిఏసిఎస్ ల పదవి కాలం ప్రభుత్వం పొడిగించడం పట్ల తీసుకున్న నిర్ణయం పై గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత, మానకొండూరు సొసైటీ డైరెక్టర్ అంజిత్ రావు కు సంఘానికి, గ్రామానికి మరింత సేవలందించాలని గ్రామ యువకులు, కాంగ్రెస్ నాయకులు సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మాశం శాలిని సాగర్, మాజీ సర్పంచ్ చలిగంటి సంపత్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాశం రామకృష్ణ, రావుల చిన్న రవి గౌడ్ గంగిపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రావుల పెద్ద రవి గౌడ్, మార్కెట్ డైరెక్టర్ యూత్ నాయకులు రాకేష్,దిలీప్,అరవింద్ నవీన్ పాల్గొన్నారు.

## మండల డీజే యూనియన్ కార్యవర్గం ఎన్నిక

చిగురుమామిడి, ప్రభాత వా

చిగురుమామిడి మండల డీజే అసోసియేషన్ యూనియన్ ఎన్నికలు శనివారం రోజున జరిగాయి. ఇందులో అధ్యక్షులుగా మర్రి ఐలయ్య, ఉపాధ్యక్షులుగా చెరుకు శ్రీకాంత్, కోశాధికారి గా బోల్ల రాజుతో బాటుగా కార్యవర్గ సభ్యులుగా దండి రంజిత్, గందె అనిల్, ఎండి షాదిక్, అజయ్, విక్కీ, హరీష్, అంజి, భరత్, బండి ప్రశాంత్, శ్రీకాంత్, సంతోష్, శ్రీధర్ నరేష్,సతీష్,, భగత్, ఉదయ్ తదితరులు ఉన్నారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ నిబంధనల మేరకు మాత్రమే డీజేలు నడిపించాలని, విరుద్ధంగా నడిపినప్పుడు చిక్కుల్లో పడతారని, తగిన జాగ్రత్తలు పాటించాలని డీజే నిర్వాహకులను కోరారు.

## బిజెపి నాయకుడికి ఆర్థిక సహాయం..

మానకొండూర్, ప్రభాత వార్త :

మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ మండల నాయకుడు ఆరెల్లి తిరుపతి కి ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. శనివారం బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, కార్మికుల జిల్లా కన్వీనర్ పూదరి రమణ గౌడ్, మండల ఉపాధ్యక్షులు ఉషకోయిల రమేష్, సీనియర్ నాయకులు వంగల ఆంజనేయులు ఆస్పత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న బిజెపి నేత తిరుపతిని పరామర్శించారు. అలాగే మండల బిజెపి నాయకులు కార్యకర్తల సహకారంతో తిరుపతికి రూ. 12 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు






## పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కరీంనగర్ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, వాణీనికేతన్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ధన్గర్వాడి



ఉన్నత పాఠశాల, గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ శనివారం సందర్శించారు. పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబోయే గదులను, అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ సంఖ్యను ఓటర్లకు కనిపించే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు. అన్ని కేంద్రాల్లో వెలుతురు ఉండేలా చూడాలన్నారు. దివ్యాంగ ఓటర్లకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి ఓటరు స్వేచ్ఛగా ప్రశాంతమైన వాతావరణంలో తన ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మార్వోలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ మహేశ్వర్, తహసిల్దార్లు నరేందర్, అనుపమ, ఎంపీడీవో రాము, ఆర్ఐ లు శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల నాటక ప్రదర్శనలు

**అభినందించిన కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

సమాజాన్ని చైతన్యవంతం చేసేలా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కళాభారతిలో శనివారం ప్రదర్శించిన నాటకాలు ఆలోచించేలా చేశాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించాలన్న ఉద్దేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి 45 మంది విద్యార్థులకు 14 ఆదివారాల పాటు మాస్క్ ఇన్స్టిట్యూట్ నుండి నాటక రంగంలో శిక్షణ ఇప్పించారు. విద్యార్థులతో శనివారం సాయంత్రం కళాభారతిలో చిల్డ్రన్స్ థియేటర్ ఫెస్టివల్ 2025 కార్యక్రమం ద్వారా తమ ప్రదర్శనలు ఇచ్చారు. ఓటు హక్కు వినియోగించుకోవడం, మాదకద్రవ్యాలు, మద్యపానం వల్ల నష్టాలు, రోడ్డు భద్రత తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటకాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ నాటకాలకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి రూపకల్పన చేయడం విశేషం. వేదికపై వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఏకపాత్రాభినయం, నృత్య ప్రదర్శనలు, హాస్య నాటికలు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వీక్షించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు భూనాధాచారి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సైన్స్ ఆఫీసర్ జయపాల్ రెడ్డి, ఫోక్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు కృపాదానం, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట కు భూమి పూజ



వీణవంక, (ప్రభాత వార్త):

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో శనివారం గ్రామ దేవతలైనా భూ లక్ష్మి, మా లక్ష్మి - బొడ్రాయి, పోచమ్మ విగ్రహ ప్రతిష్టకు గ్రామస్థుల హాజరు కాగా అర్చకుడు నరసింహాచార్యులు వేద మంత్రోచ్ఛరణల మధ్య భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అర్చకుడు మాట్లాడుతూ వచ్చే నెల 3 నుండి 6 వ వరకు ప్రతిష్ట కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ గ్రామ మాజీ సర్పంచులు మోరే సారయ్య, గొట్టె ముక్కుల సంపత్ రావు, మాజీ ఉప సర్పంచ్ చొప్పరి తిరుపతి తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వృక్షార్చనతో తెలంగాణ జాతిపితకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుదాం

బోయినిపల్లి, (ప్రభాత వార్త):

బోయినిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి



కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి వృక్షార్చన పోస్టర్‌ను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విడుదలను చేశారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన (హరిత సేన వృక్షార్చన) కార్యక్రమంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఈ నెల 17వ తారీఖున ప్రతి గ్రామంలో మూడు మొక్కలు నాటలని పిలుపునిచ్చారు. కేసిఆర్ హరిత హారంతో రాష్ట్రాన్ని మంతటా మొక్కలు నాటి రాష్ట్రాన్ని పచ్చగా చూడాలని ఎంతో కృషి చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ వైస్ ఎంపిపి కొనకటి నాగయ్య, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జూ, సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు గుంటి శంకర్, చిందం రమేష్, బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రమేష్, బోయిని రాజు, దాసరి సుధాకర్, ఎండి. హైమద్ హుస్సేన్, కాపు సంఘం అధ్యక్షులు బుర్ర రాజు, దూస మధు, గుర్రం జగన్ గౌడ్, ఎడపెల్లి శ్రీరాములు, వాసల శ్రీనివాస్, కట్ల లింగయ్య, పొత్తూరి రాజేంద్ర ప్రసాద్, బుర్ర పూర్ణ చందు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి

వేములవాడ టౌన్, (ప్రభాత వార్త):



వేములవాడ ఏసిపి ఆఫీస్‌లో ఎస్. శేషాద్రిని రెడ్డి ఐపిఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖలీలుద్దీన్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వేములవాడ, వెంకటేశ్వర్లు చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్, బి. వీర ప్రసాద్ వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్ వేములవాడ రూరల్ సిఐ, వేములవాడ సబ్ డివిజన్ కి సంబంధించిన పోలీస్ ఆఫీసర్లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అన్వర్, ప్రసాద్ లు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ మున్సిపాలిటి రాష్ట్రంలో రెండో స్థానం

### -- కమిషనర్ సమ్మయ్య

జమ్మికుంట/హుజూరాబాద్, (ప్రభాత వార్త):



హుజూరాబాద్ మున్సిపాలిటీ రాష్ట్రవ్యాప్తంగా ఇంటి పన్నుల వసూలులో రెండవ స్థానంలో నిలిచిందని హుజూరాబాద్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.... హుజూరాబాద్ మున్సిపాలిటి ఇంటి పన్ను వసూలు విషయంలో గతంలో ఐదో స్థానంలో ఉండేదని, తాను కమిషనర్ గా వచ్చిన తర్వాత ఉద్యోగుల సహాయంతో తీసుకున్న చర్యల మూలంగా 2.03 కోట్ల రూపాయలు వసూలు చేసి రాష్ట్రంలో 76.95 శాతం వసూలు చేసిన మున్సిపాలిటీగా రికార్డు సాధించిందని అన్నారు. హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలో ఇంటి పన్నులు కట్టె వారి సంఖ్య 9431 మంది ఉన్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ప్రతి మున్సిపాలిటి 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించిందని, ప్రభుత్వ నిర్దేశం ప్రకారం రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచే విధంగా ఉద్యోగుల, ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని అన్నారు.

## ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



హుజూరాబాద్ టౌన్, (ప్రభాత వార్త):

బంజారాల దేవుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు శనివారం హుజూరాబాద్ పోస్ట్ ఆఫీస్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సంత్ సేవాలాల్ చూపిన మార్గం ప్రజలు ఆచరించడానికి అహింసా మార్గంలో ఆయన పయనించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో తపాలా కార్య ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు యు. మహేందర్, ఎస్టీ పోస్టల్ అసోసియేషన్ డివిజన్ నాయకులు బానోత్ తిరుపతి నాయక్, పోస్ట్ మాస్టర్ చిలుకమారి ప్రవీణ్, ఏఐపిఈయు గ్రూప్ - సి బ్రాంచ్ కార్యదర్శి జక్కు రజినీకాంత్, ఉద్యోగులు సందీప్, మోలుగురి శ్రీనివాస్, అనిల్, గౌరవ్, సంకటి హరీష్, బండి సతీష్, మెలుగు స్వామి, మడుపు రాజేష్, ల్యాంబిగే శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## అంబాల వైన్ షాప్ వద్ద గలాట కేసు నమోదు : ఎస్ఐ వీరభద్రరావు

కమలాపూర్, (ప్రభాత వార్త):

శుక్రవారం కమలాపూర్ మండలంలోని అంబాలలో వైన్ షాపు పర్మిట్ రూమ్ లో జరిగిన ఘర్షణకు సంబంధించి అంబాల గ్రామ నివాసి సందీప్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడిందని, ఫిర్యాదు ప్రకారం అంబాల వైన్స్ పర్మిట్ రూమ్ కి వెళ్లి మద్యం సేవిస్తుండగా గోల్కొండ ఉదయ్ తేజ, అతని మిత్రులు పర్మిట్ రూంలోనికి రెండు ఆటోలతో వచ్చి హారన్ అదే పనిగా కొడుతుండగా గంధసిరి నగేష్ అను అతడు అలా ఎందుకు హారన్ కొడుతున్నారని అనడంతో వారి మధ్య ఘర్షణ మొదలవగా ఘర్షణను ఆపడానికి సందీప్ జోక్యం చేసుకున్నప్పుడు ఉదయ్ తేజ, అతని స్నేహితులు అతనిపై బీర్ సీసాలు, కర్రలతో దాడి చేశారని ఆరోపించారు. అతనిపై దాడి చేసినందుకు గాను వారిపై సందీప్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరభద్రరావు తెలిపారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

జమ్మికుంట టౌన్, (ప్రభాత వార్త):

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను జమ్మికుంట సిఐ వరంగంటి పట్టుకున్నారు. శనివారం జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ వరంగంటి రవి తన సిబ్బందితో ఉదయం పెట్రోలింగ్ చేస్తుండగా అగ్రికల్చర్ మార్కెట్ కొత్తపల్లి రోడ్డు దగ్గర ట్రాక్టర్ నెంబర్ టిఎస్ 03 ఈజెడ్ 9462 నంబర్ గల ట్రాక్టర్ లో జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన అడ్డూరి రమేష్ అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా అతనిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవి తెలిపారు.

# హుజూరాబాద్ వార్త



## మహిళ సహాయత కమిటిలకు శిక్షణా కార్యక్రమం



కమలాపూర్, (ప్రభాత వార్త):

శనివారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామ పంచాయతి భవనంలో మహిళ సహాయత కమిటి సభ్యుల కోసం ఒక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం మహిళలను శక్తివంతం చేయడం, వారి సమస్యలను అట్టడుగు స్థాయిలో పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుని నిర్వహించారు. మహిళల సంక్షేమాన్ని ప్రోత్సహించడంలో మహిళా సహాయక కమిటీల ప్రాముఖ్యతను శిక్షణా సమన్వయకర్త ఇందిరా వివరించి చెప్పారు. కమిటీ సభ్యులు మహిళల సమస్యల గురించి తెలుసుకోవాలని, మద్దతునిచ్చే సంస్థలు, వ్యవస్థలపై జ్ఞానం కలిగి ఉండాలని ఆమె వివరించి చెప్పారు. మహిళల స్వయం సహాయక బృందాలు, అంగన్‌వాడి ఉపాధ్యాయులు, ఆశా కార్మికులు, యువత, సంస్థ సభ్యులు, రైతుల యూనియన్ నాయకులు, వార్డు సభ్యుల సభ్యులతో కూడిన కమిటీలు, హింస, వేధింపులకు భయం లేకుండా మహిళలు జీవించగల సమాజాన్ని సృష్టించే దిశగా కృషి చేస్తాయని అన్నారు. కమిటి సభ్యుడు లావణ్య గ్రామంలో మహిళల సమస్యలను పరిష్కరించడానికి వివిధ విభాగాలతో, సమన్వయంతో కమిటీలు పని చేయవలసిన అవసరాన్ని ఎత్తిచూపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల గ్రామ మహిళ సహాయత కమిటి సభ్యులు, సహాయత కమిటి సభ్యులు విఓఎ లు లావణ్య, హైమ, పద్మ, మమత, సర్వోదయ సంస్థ కో ఆర్డినేటర్ శ్రీలత పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్



జమ్మికుంట రూరల్, (ప్రభాత వార్త):

జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన అయిత రాజ్య లక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మృతురాలి కుటుంబాన్ని శనివారం కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్తికేయుడు రాధాకృష్ణ తల్లి రాజ్యలక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా శనివారం వారి నివాసానికి వెళ్లి రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజ్యలక్ష్మి మృతి ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్, జమ్మికుంట యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్, కాంగ్రెస్ నాయకులు రాచపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో పారిశుద్ధ్య కార్మికుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం నాయకులు మురళీధర్ రావు, ఎ.ముత్యం రావు

## మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుల జెంసి జనరల్ బాడీ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండంలో పని చేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ కార్మికులపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, అధికార్యులెతే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని బిఆర్టీయు మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మురళీధర్ రావు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.ముత్యం రావు అన్నారు. మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయ కాలనీలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్లో జనరల్ బాడీ సమావేశం శనివారం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ అంతే కాకుండా పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు అయిన చీపుర్లు, పారలు, గంపలు, రక్షణ పరికరాలు అయిన చెప్పులు, మాస్కులు, గ్లౌజులుతోపాటు బెల్లం, సబ్బులు, కొబ్బరి నూనె ఇవ్వకుండా అధికారులు పనులు చేయించుకుంటున్నారని అన్నారు. ఇవి ఇవ్వాలని అంటే మీకు ఇష్టం ఉంటే పని చేయండి, లేదంటే పనులకు రాకండి అంటున్నారని ఆరోపించారు. కమీషనర్ ట్రాన్స్ ఫర్ అయినప్పటికీ ఇప్పటి వరకు కొత్త కమీషనర్ని కార్పొరేషన్‌కు నియమించలేదన్నారు. కమీషనర్ స్థానంలో వచ్చిన జిల్లా డిప్యూటీ కలెక్టర్ అరుణ శ్రీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరితే కనీసం వినడానికి కూడా ఇష్టం చూపడం లేదని అన్నారు. వారు తన విధానాన్ని మార్చుకోవాలని అన్నారు. అదేవిధంగా కార్మికులకు పండుగ, జాతీయ సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసిన కార్మికులకు అన్ని ఏరియాల్లో వేతనాలు ఇచ్చారని కానీ రామగుండం మున్సిపల్లో మాత్రం ఇప్పటి వరకు వేతనాలు ఇవ్వకపోవడం చూస్తుంటే కార్మికుల పట్ల అధికారులకు ఎంత నిర్లక్ష్యం ఉందో తెలుస్తుందని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. మోదీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్లు తీసుకు వచ్చారని వాటిని ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని వీటిని అడ్డుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు మున్సిపల్ గౌరవ అధ్యక్షులు వై.యాకయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగామ రాయమల్లు, జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, నాయకులు కిషన్ నాయక్, రాధాకృష్ణ, నాగమణి, సారయ్య, సునీత, రామలక్ష్మి, పోసమ్మ, బోయిని రవీందర్, మంథని లింగయ్య, రాజేందర్, వేల్పుల రాయమల్లు, రూప, పద్మ, లత, లక్ష్మీ, మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులు 300 మంది పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన సింగిల్ విండో చైర్మన్ లు

సుల్తానాబాద్ ప్రభాతవార

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీకాలాన్ని ప్రభుత్వం ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు కు, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపీ గడ్డం వంశీ , ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు, జిల్లాలోని ప్రజాప్రతినిధుల కు కెడిసిసి పాలకవర్గం పక్షాన, పిఎ సి ఎస్ ల పక్షా న సుల్తానాబాద్




సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ దేవర్నేని మోహన్ రావు, ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, అప్పన్నపేట చైర్మన్ సంపత్, పోత్కపల్లి చైర్మన్ సుమన్ రెడ్డి లు కృతజ్ఞతలు తెలిపారు, శనివారం సుల్తానాబాద్ సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతన్నలకు సేవ చేయడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. సొసైటీల చైర్మన్ లు చేస్తున్న సేవలకు, అభివృద్ధికి ప్రభుత్వం గుర్తించి ఆరు నెలల పదవీకాలంను పొడిగించడం సంతోషమన్నారు. ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవోలు బూరుగు సంతోష్ , వల్ల కొండ రమేష్,, సింగిల్ విండో డైరెక్టర్లు పన్నాల రాములు, ముద్దసాని సురేష్ రెడ్డి , కూకట్ల ఓదెలు, తెలుకుంట్ల సుగుణాకర్ పలువురు పాల్గొన్నారు, అలాగే శివ పల్లి గ్రామం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే విజయ రమణారావును సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

## గంజాయితోపాటు గుడుంబా నివారణకు చర్యలు అదనపు కలెక్టర్ డి.వేణు మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో మాదకద్రవ్యాలను నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, విద్యా సంస్థలలో యాంటి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు చేయాలని, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాల ద్వారా అలవాటు మానిపించాలని అన్నారు. విద్యా సంస్థల్లో నిర్వహించే పేరెంట్ టీచర్స్ సమావేశాలలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే వచ్చే పరిణామాలు, మాదకద్రవ్యాల బానిసత్వం నివారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్ మొదలగు అంశాలను వివరించాలని, పేరెంట్స్ చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాల పై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డి అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్‌కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ రోడ్డు భద్రత ప్రమాణాల పై అవగాహన కల్పన, బర్డ్ ఫ్లూ బ్రదర్ అంశాలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించే పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా ఆబ్కారి శాఖ అధికారి మహిపాల్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా వార్షికోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త.


సింగరేణి ఉన్నత పాఠశాల సెక్టార్ 2లో పాఠశాల క్రీడా వార్షికోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చదువుతోపాటు క్రీడల్లో చురుగ్గా పాల్గొనడంతో శరీర దారుఢ్యం, మేధాశక్తికి ఎంతో దోహద పడుతుందని, ప్రతి ఒక్క విద్యార్థి క్రీడలలో ఉత్సాహంగా పాల్గొని గెలుపు ఓటములు ముఖ్యం కాకుండా ఉత్సాహంగా పాల్గొనాలని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ శ్రీనివాస్, టీచర్స్ స్వర్ణలత, రాధిక, శ్రీలత, సుజాత, శశికళ, హెప్సిబా, కుమార స్వామి, శ్రీనివాస్, పూర్ణ చందర్, రేష్మా తదితరులున్నారు.

# రావూస్ స్కూల్‌పై క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్‌కు శ్రీ అక్షర విద్యాలయం, కెకె గ్రూప్ చైర్మన్ కోట కుమార్ విజ్ఞప్తి

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని రావూస్ స్కూల్‌పై క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు శ్రీ అక్షర విద్యాలయం, కెకె గ్రూప్ చైర్మన్ కోట కుమార్ విజ్ఞప్తి చేశారు. గోదావరిఖనిలో గతంలో సప్తగిరి కాలనీలో అన్ని రకాల ప్రభుత్వ అనుమతులు, సిబిఎస్ఇ అనుమతులతో శ్రీ అక్షర విద్యాలయం పేరుతో తాను పాఠశాలను కొనసాగించడం జరిగిందని తెలిపారు. అయితే వ్యాపారం రీత్యా తన స్కూల్ బిల్డింగ్‌ను రావూస్ విద్యా సంస్థ నిర్వహణ కోసం అప్పజెప్పడం జరిగిందని, తరువాత కొద్ది రోజులకు రావూస్ విద్యా సంస్థ యాజమాన్యం చేస్తున్న పద్ధతులు, విద్యార్థులను వారి తల్లి తండ్రులను మోసం చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని విషయం తెలిసిన వెంటనే తనకు నచ్చక పోయానరికి, తనకు రావాల్సిన స్కూల్ బిల్డింగ్ రెంట్ కూడా లక్షల రూపాయలు ఎగవేత లాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయని నిలదీస్తే తనపై, తన కుటుంబ సభ్యులపై కేసులు నమోదు



చేయించారని తెలిపారు. శ్రీ అక్షర స్కూల్ సిబిఎస్ఇ అనుమతులతో రావూస్ స్కూల్ యాజమాన్యం అనుమతులు తమకే ఉన్నాయని ప్రచారం చేసుకుంటూ విద్యార్థుల తల్లి తండ్రులను మోసం చేస్తూ వారి దగ్గరి నుండి అందినకాడికి ఆర్థికంగా దోచుకుంటున్నారని

# పర్యావరణం పై విద్యార్థులకు అవగాహన

చొప్పదండి, ప్రభాతవార్త

పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన నిర్వహించారు ఈ మేరకు సిజిఆర్ యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం ఆధ్వర్యంలోఅవగాహన సదస్సు నిర్వహించారు.సి జి ఆర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పి అనుదీప్ మాట్లాడుతూ పాఠశాల లో చెట్లు నాటుతూ పచ్చదనాన్ని పెంపొందిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని విద్యార్థులను కోరారు. సిజిఆర్ సంస్థ తెలంగాణ విద్యాశాఖ తో అనుసంధానమై రాష్ట్రంలో కోటి మొక్కలు నాటాలని లక్ష్యంతో ముందుకు వెళుతుందని ఇందులో భాగంగా ఇప్పటికే 34 లక్షల మొక్కలు నాటామని తెలిపారు. జడ్పిహెచ్ఎస్ బాలుర చొప్పదండి స్కూల్ ఎర్త్ క్లబ్ చక్కగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అభినందించారు. పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం యు జలపతి మాట్లాడుతూ విద్యార్థులంతా విధిగా తమ జన్మదినం మొక్కలు




నాటాలని కోరారు. స్కూల్ ఎర్త్ క్లబ్ మెంటర్ గా ఉన్న పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులంతా మొక్కలు నాటుతూ వాటిని నిరంతర పర్యవేక్షణ చేయాలని కోరారు మరొక సిజిఆర్ ప్రతినిధి బి రవి పాటల ద్వారా పర్యావరణ పరిరక్షణ ఏ విధంగా చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.డి జలీల్ ఎం సత్య నారాయణ బి వీరేందర్, డి పుష్పలత కే శారద బి సుధారాణి ఎస్ శారద కోళ్ల పూరి చంద్రశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు




# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలం రాజారం గ్రామ మాజీ సర్పంచ్ గా పనిచేసిన ఎడిపల్లి సత్యమ్మ శనివారం అనారోగ్యంతో మృతిచెందగా, విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే శంకర్ మృతురాలి కుటుంబ సభ్యు ల ను పరామర్శించి సంతాపం తెలిపారు, కార్య క్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి రామ్మోహన్ రావు సింగిల్ విండో ఛైర్మన్ సాగర్ రావు, ముత్యంపేట, రాంపూర్ మాజీ సర్పంచ్లు బద్దం తిరుపతిరెడ్డి లు , మాజీ కోఆప్షన్ సభ్యులుఅజార్, టిఆర్ఎస్ నాయకులు కోటేశ్వరరావు ,దేవర్నాజ, సురేష్, మల్లారెడ్డి, శేఖర్, ప్రవీణ్ పాల్గొన్నారు

# మల్లికార్జున్ రెడ్డికి ఐ సి ఏ ఆర్ జాతీయ అవార్డు

చొప్పదండి, ప్రభాతవార్త



మండల పరిధిలోని రేవెల్లి గ్రామానికి చెందిన మావురం మల్లికార్జున్ రెడ్డికి జాతీయస్థాయి అవార్డును వ్యవసాయ రంగంలో ప్రధానం చేసేందుకు ఎంపిక ఈ మేరకు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసర్చ్ అవార్డుకు జాతీయస్థాయిలో ఆరుగురు రైతులను ఎంపిక చేయగా వారిలో మావురం మల్లికార్జున్రెడ్డి వ్యవసాయ ఆవిష్కరణలు ఉత్పత్తి వ్యాప్తికి దోహదపడిన అత్యుత్తమ రైతులకు ఇచ్చే ఐ ఏ ఆర్ ఐ ఫెలో ఫార్మర్ అవార్డుకు ఆయనను ఎంపిక చేశారు ఈ అవార్డు ఢిల్లీలో పూస కృషి విజ్ఞానమేల లో ఫిబ్రవరి 22 నుండి 24 వరకు నిర్వహించే సమావేశంలో కేంద్ర మంత్రులు అవార్డునుఅందజేయనున్నారు మల్లికార్జున్రెడ్డి గతంలోనే వేశారంగంలో అందించిన విప్లవాత్మక మార్పులకు ఏ ఆర్ ఐ 8 ఫార్మర్ అవార్డును 2001 లోనే అందుకున్నారు గతంలో కూడా జాతీయస్థాయిలో ఉత్తమ రైతుగా ఎంపికై దేశ ప్రధాని మోదీ చేత అవార్డును అందుకున్నారు మరోసారి అవార్డు రావడంతో జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# టీవీ నిర్మూలనపై అవగాహన

చొప్పదండి ,ప్రభాతవార్త



పట్టణంలోని పురపాలక సంఘం లో మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు మున్సిపల్ శానిటేషన్ కార్మికులకు జాతీయ టీబీ నిర్మూలన అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దే శించి జిల్లా టిబినిర్మూలన కోర్డినేటర్ అశోక్ మాట్లాడుతూ టీబీ లక్షణా లను సోకిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. టిబి సోకితే ఆలస్యం చేయకుండా వెంటనే చికిత్స చేసుకోవాలని లేదంటే ప్రాణా లను కోల్పోయే పరిస్థితి ఉంటుంది అని వివరించారు. ఈ కార్య క్రమంలో మెడికల్ ఆఫీసర్ కీర్తన సమీనా బేగం మున్సిపల్ మేనేజర్ డి ప్రశాంత్, సిహెచ్ఓ వెంకటస్వామి, మెప్మా ఏ డి ఎం సి మల్లీశ్వరి, ఏఎన్ఎం విజయ లక్ష్మి నల్లల పుష్పలత మెప్మా ఆర్పీలు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన సింగిల్ విండో పాలకవర్గం

చొప్పదండి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాల పదవీ కాలాన్ని మరో 6 నెలలు పొడిగించినందుకు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి పాలకవర్గ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కుకృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం వలన సహకార సంఘాలు రైతులకు మరో ఆరు నెలల పాటు సేవలు అందించే అవకాశం ఏర్పడిందని, ఈ సమయాన్ని సద్వి నియోగం చేసుకుని సంఘాన్ని మరింత అభివృద్ధి పథంపై నడిపించడానికి ప్రయత్నిస్తామని అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డితెలిపారు. ఈ సందర్భంగా సహకార సంఘం ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్ పాలక వర్గ సభ్యులు గుగ్రం ఆనంద రెడ్డి, రెవెల్లి బాలయ్య, కళ్లెం లక్ష్మా రెడ్డి, నాంపల్లి మల్లయ్య, మంగళారపు మల్లారెడ్డి, లంబు రాజి రెడ్డి, కోన్న తిరుపతి రెడ్డి, సత్తు నర్సయ్య, బండారి కొమురయ్య, దుర్గం పద్మ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మొక్కల సంరక్షణ




**గంగాధర.. ప్రభాత వార్త** గంగాధర మండలం గర్శకుర్తి గ్రామం లో ని ప్రభుత్వ పాఠశాలలో. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రేవల్యూషన్ అనే సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారం తో కోటి మొక్కల ను నాటి వాటిని సంర్శక్షచే కార్యక్రమం ని చేపట్టింది. అందులో భాగంగా శనివారం రోజున.గర్శకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. ఆవరణంలో ఉన్నటువంటి ఒక పెద్ద మర్రి చెట్టును మాతృ వృక్షంగా (మదర్ ట్రీ )ఎంపిక చేసుకోవడం జరిగింది. మరియు యంగ్ ఎర్త్ లీడర్స్ (వై ఈ ఎల్) ప్రోగ్రాం లో భాగంగా పుడమి నాయకులను ఎన్ను కోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో సి జి ఆర్ సంస్థ ప్రతినిధులు. అనుదీప్. రవి.అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో. పాఠశాల ప్రధానో పాధ్యాయులు.కే శశికాంత్ రెడ్డి.వ్యాయామ ఉపాధ్యా యులు ఇనుముల రవీందర్. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజాపాలన సేవా కేంద్రం లో కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలి

మున్సిపల్ కమిషనర్ నాగరాజు

**చొప్పదండి, ప్రభాతవార్త**



చొప్పదండి పురపాలక సంఘంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రంలో తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు తెలిపారు ఈ మేరకు ఇంటింటి సర్వే సమయంలో ఇంటికి తాళం ఉండి వివిధ కారణాలతో అందుబాటులో లేనివారు తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్వేలో భాగంగా తమ వివరాలను అందించని వారికి ఈ అవకాశాన్ని కల్పించిందని తెలిపారు ఈనెల 16 నుండి 28 వరకు తమ పురపాలక సంఘం కార్యాలయంలో ప్రజా పాలన సేవ కేంద్రం ఉంటుందని అప్పుడు అందుబాటులో లేనివారు ఇప్పుడు తప్పకుండా తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు

# ట్రాన్స్ ఫార్మర్ కాలి.. ఎండుతున్న పంట పొలాలు ట్రాన్స్ ఫార్మర్ ఎదుట రైతుల నిరసన



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ట్రాన్స్ ఫార్మర్ కాలి పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామ శివారులోని కాలిన ట్రాన్స్ఫార్మర్ ఎదుట శనివారము రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఎండలు మండుతున్న దృష్ట్యా ట్రాన్స్ఫార్మర్ కాలిపోయి మూడు రోజులు గడుస్తున్న సెస్ సిబ్బంది తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో బోరుబావిల వద్ద నీరు పారక వేసిన వరిచేలు ఎండిపోతున్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫార్మర్ కింద దాదాపు 40 ఎకరాల పంట పొలాలు సాగవుతున్నట్లు తెలిపారు. తక్షణం ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు శివంది దేవయ్య, అక్బర్, రాజు, శివంది దేవేందర్, కంటే దేవయ్య, దోమకొండ రాజయ్య, భూమయ్య, రాములు, శ్రీనివాస్, కృష్ణ కాంత్, కొరెపెల్లి శేఖర్ రావు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# అంజన్న ఆలయానికి పులిహోర ప్యాకింగ్ యంత్రం అందించిన భక్తుడు

మల్యాల, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి ఓ భక్తుడు పులిహోర ప్యాకింగ్ చేసే యంత్రాన్ని కానుకగా అందజేశాడు, సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వరద వెల్లి గ్రామానికి చెందిన పీచర శ్రీ హర్ష రాజ్యలక్ష్మి లు ఈ మేరకు శనివారం కొండగట్టు ఆలయం కు వచ్చి శ్రీ స్వామి వారిని దర్శించుకుని ఆలయంలో పులిహోర ప్యాకింగ్ చేయడానికి ప్రత్యేకించి కొనుగోలు చేసిన యంత్రాన్ని ఆలయ అధికారులకు అందించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రసాద తయారీ కేంద్రంలో ప్యాకింగ్ చేసే యంత్రానికి పూజలు నిర్వహించి, కానుక అందజేసిన భక్తునికి ఆలయంలో శ్రీ స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు,

# అగ్గి తెగులు నివారణకు రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**వంచ వినీత, రూరల్ మండల వ్యవసాయ అధికారి**

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త** రైతులు వ్యవసాయ సాగులో మెలకువలు నేర్చుకొని పంట దిగుబడి పెంచుకోవాలని వేములవాడ రూరల్ వ్యవసాయ అధికారి వంచ వినీత అన్నారు. వ్యవసాయ పంటలపై ప్రభాతవార్త ఆమెను ప్రశ్నించగా రైతులకు పలు సూచనలు చేశారు.

**ప్రభాతవార్త :** రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయా

**వ్యవసాయ అధికారి:** ఎరువులు అందుబాటులో ఉన్నాయి. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నాము

**ప్రభాతవార్త :** వేములవాడ మండలంలో యాసంగిలో సాగు ఎంత మేరకు చేశారు

**వ్యవసాయ అధికారి:** వేములవాడ రూరల్ మండల పరిధిలో సుమారు పది వేల ఎకరాల



వరి సాగు అయిందని అలాగే కొంత ఇతర పంటలు కూడా వేశారు

**ప్రభాతవార్త:** వరి ఏ దశలో ఉంది? రైతులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి

**వ్యవసాయ అధికారి :** రూరల్ మండలంలో వరి సాగు ప్రస్తుతం పిలకదశ నుండి పొట్ట దశలో ఉంది. వరికి కాండం తొలుచు పురుగు పట్టే అవకాశం ఉంటుందని కాండం తొలిచే పురుగు ఉంటే రైతులు వరి సాగుపై వేప నూనె 1500 పీపీ ఎం ఎకరానికి 350 మిల్లి లీటర్ల చొప్పున పిచికారి చేయాలి.

**ప్రభాతవార్త :** వరి సాగుపై అగ్గితెగులు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి

**వ్యవసాయ అధికారి :** ఒక ఎకరం వరి సాగుపై ట్రై సైక్లోజిల్ 0.6 గ్రా/ లీటరు నీటికి ఐసోప్రోథయోలిన్ 1.5 / లీటరు నీటికి కాసుగామైసిన్ 2.5 (గా+ లీటర్ నీటికి కలిపి పిచుకారి చేయాలి.

**ప్రభాత వార్త :** మండలంలో మొత్తం వ్యవసాయ విస్తీర్ణం ఎంత ఉంది. ఏ పంటలు వేసారు?

**వ్యవసాయ అధికారి :** వేములవాడ రూరల్ మండలం పరిధిలో దాదాపు సాగు పదివేల ఐదు వందల ఎకరాలు ఉంటుందని అందులో వరి సుమారు పది వేల ఎకరాలు సాగయింది. ప్రస్తుతం వరి పంట ఎకరం విస్తీర్ణంలో ఉంటే 25 కిలోల యూరియా 15 కిలోల పొటాష్ తో రైతులు పై పాటుగా వేసుకోవాలి

# ఘనంగా సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

**.రుద్రంగి ప్రభాతవార్త:** రుద్రంగి మండలం బడి తండాలో శనివారం రోజున సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286 జయంతి.సేవాలాల్ జయంతి పురస్కరించుకొని గ్రామాల్లోని సేవాలాల్ ఆలయాలను మామిడి, అరటి ఆకులతో, ప్రత్యే కఅలంకరణములతో అత్యంత సుంద రంగా అలంకరించారు. ఆలయ పూజార్లు జగదాంబ దేవి, సేవాలాల్ స్వామి వారికి ఉదయం 6గంటలకు వేద మంత్రాలతో, పంచాముత అభిషేకము జరిపి భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు చేశారు. అన్ని గ్రామాల గిరిజన నాయకులు బడితండాలోని సేవాలాల్ ఆలయం నుండి రుద్రంగి వరకు నృత్యాలు చేసుకుంటూ బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలం బడితండా గ్రామంలోని సేవాలాల్ మహారాజు మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ జగదాంబ దేవి



సేవాలాల్ మహారాజ్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజలందరికీ సంతు సేవాలాల్ 286 జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ సేవలు చీర స్మరణీయం అన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఎన్నో త్యాగాలు చేసిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ప్రతి ఏడ నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వం తరఫున సంతు సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు .గిరిజనులకు సంబంధించిన హక్కులను రక్షించడానికి ప్రభుత్వం ముందు ఉంటుందనీ. సంత్ సేవాలాల్ మహారాజ్ మత్తు పదార్థాలకు



దూరంగా ఉండాలనీ చెప్పినట్లుగా అనుసరిస్తూ ప్రజా ప్రభుత్వంలో గంజాయి రహిత రాష్ట్రంగా మారడానికి కృషి చేస్తుందన్నారు.ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. రాష్ట్ర యూనియన్ కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి నాయకులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, బీఆర్ఎస్ రుద్రంగి మండల అధ్యక్షులు దేగావత్ తిరుపతి, నాయకులు నరహరినాయక్, మంగిలాల్, మోహన్, రమణయ్య, రాందాస్, భూమా నాయక్, గజన్లాల్, బలరాంనాయక్లతో పాటు గిరిజ ననాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నాం

**/ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రాజు**

**మహా శివరాత్రి జాతర కోసం ఆర్టీసీ చేసిన ఏర్పాట్లు పరిశీలించిన ఆర్ ఎం**



**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:** వేములవాడ మహాశివరాత్రి జాతరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 778 అదనపు బస్సులు నడిపిస్తున్నట్లు రీజనల్ మేనేజర్ బి రాజు తెలిపారు. మా మహాశివరాత్రి జాతర కోసం ఆర్టీసీ ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి జాతర కోసం ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నామని జాతర కోసం నిర్మల్ డిపో నుండి 83 బస్సులు, ఆర్మూర్ డిపో నుండి 100 బస్సులు, నిజామాబాద్ డిపో నుండి 17 బస్సులు, కామారెడ్డి డిపో నుండి 33 బస్సులు, నర్సంపేట మహబూబాబాద్ డిపోల నుండి 30 బస్సులు, వరంగల్ నుండి 21 బస్సులు, హనుమకొండ నుండి 27 బస్సులు పరకాల డిపో నుండి 24 బస్సులు మొత్తం 778 బస్సులు నడిపిస్తున్నామని,భక్తులు ఈ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. మహాశివరాత్రి జాతరకు వచ్చి తిరిగి వెళ్లే భక్తులకు కూడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా పని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఆర్ఎం భూపతి రెడ్డి, వేములవాడ డిపో మేనేజర్ బోనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# నేరాలు నియంత్రానికే సీసీ కెమెరాల ఏర్పాటు



**చందుర్తి, ఫిబ్రవరి 15: ప్రభాతవార్త** నేరాల నియంత్రానికే సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి అన్నారు. శనివారం చందుర్తి మండలంలో మర్రిగడ్డ గ్రామంలో ప్రధాన వీధులు, చౌరస్తాల్లో గ్రామస్తుల సహకారం,వర్తక యజమానులు,వివిధ కుల సంఘాలు, ట్రాక్టర్ యజమానుల సహకారంతో లక్ష 30 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన 8 కెమెరాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేరాల నియంత్రణ,శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చుని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, వివిధ ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాలు ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడోనేత్రంగా ఉపయోగపడుతుందన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సహకరించిన వివిధ కుల సంఘాలను,వ్యాపారస్తులను అభినందించారు, ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య, వివిధ సంఘాల నాయకులు,గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆట విడుపు

*చందుర్తి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం కాసేపు యువకులతో వాలీబాల్ ఆడుతూ రిలాక్స్ అయ్యారు, రుద్రంగి మండలం,చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో శుభకార్యంలో పాల్గొని కోనరావుపేట మండలం బావసాయి పేటకు వెళ్లే క్రమంలో బండపల్లి ఊర చెరువును పరిశీలించి మత్స్యకారులు తెప్పెల ద్వారా చేపలు పడుతుండగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు,అనంతరం గ్రామంలోని యువకులు వాలీబాల్ ఆడుతుండగా వారితో కలిసి సరదాగా వాలీబాల్ ఆడారు.. అక్కడే ఉన్న గ్రామానికి చెందిన న్యాత అనిల్ అనే దివ్యాంగుడు పుట్టకతో కాలు సరిగా లేక నడవడానికి ఇబ్బంది పడుతుండడం గమనించిన ప్రభుత్వ విప్ అతనికి అండగా బ్యాటరీ రిక్షా సైకిల్ అందించాలని కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడారు,

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఘనంగా సైన్స్ ఫెయిర్..

*రుద్రంగి, ప్రభాతవార్త:*



రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఘనంగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్. విద్యార్థులు కొత్త ఆవిష్కరణలపై అవగాహన పెంచుకుంటే టెక్నాలజీ పట్ల ఆసక్తి పెరిగి భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశం ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సైన్స్ ఫెయిర్లో ప్రదర్శించిన వివిధ రకాలఎగ్జిబిట్లను నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆసక్తిగా తిలకించారు. వాటికి సంబంధించిన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రతిభను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సాంకేతిక, వైజ్ఞానిక సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి. కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయన్నారు. ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ దాదాపు 180 ఎగ్జిబిట్లను ప్రదర్శించిచడం జరిగిందని, వాటిని తిలికించేందుకు తమ పాఠశాల విద్యార్థులతో పాటు మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవూరి శేషగిరి రావు వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) వ్యవస్థాపకుల్లో ఒకరైన దేవూరి శేషగిరిరావు 77వ వర్ధంతిని గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శేషగిరిరావు చిత్ర




పటానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శేషగిరిరావు మరణించిన వారి ఆశయ సాధన కోసం యూనియన్ మరింత పటిష్టంగా ఉంటూ కార్మికుల వెన్నంటి ఉంటూ అనేక ఉద్యమాలు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు కన్నం లక్ష్మి నారాయణ, ఎం.ఎ.గౌస్, ఎవిఎస్ ప్రకాశ్, తాళ్ళపెల్లి మల్లయ్య, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులున్నారు

## వేసవిలో మంచి నీటి కొరత రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

### డిపిఓ వీర బుచ్చ

ప్రభాత వార్త ఎలిగేడు

వేసవిలో మంచినీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పెద్దపెల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు శనివారం ఎలిగేడు మండల కేంద్రంలో మంచినీటి సరఫరా పైప్ లైన్ లీకేజీ మంచినీటి బావులను పరిశీలించారు గ్రామాల్లో మరమ్మతులు ఉంటే



వెంటనే చేయించాలని ఆదేశించారు సిగ్రిగేషన్ షెడ్లలో కంపోస్ట్ రసాయన ఎరువుల తయారీ వాడకంపై పరిశీలించారు గ్రామాల్లో పారిశుద్ధ పనుల్లో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు నీటి సౌకర్యం కల్పించాలన్నారు అనంతరం ఎలిగేడు జూలపల్లి పంచాయతీ కార్యదర్శులు ఈ పంచాయతీ ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామాల్లో ఇంటి పన్ను నల్ల బిల్లులు 100 పూర్తిచేసి ఆన్లైన్ చేయాలన్నారు పంచాయితీల ఆడిట్ పూర్తి చేయాలని పంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు ఈ సమావేశంలో ఎలిగేడు ఎంపీడీవో భాస్కరరావు ఎంపీవోలు ఖరీఫ్ హుస్సేన్ అనిల్ రెడ్డి కార్యదర్శులు అంజలి లలిత పున్నమయ్య రాచర్ల హరిబాబు శ్రవణ్ కుమార్ సురేష్ మహేష్ పాపయ్య లతోపాటు ఈ పంచాయతీ ఆపరేటర్లు పాల్గొన్నారు

## నా నేస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ

ప్రభాతవార్త ఎలిగేడు

ఎలిగేడు మండల కేంద్రంలో శనివారం నా నేస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ హర్షణ పెళ్లి నరసింహారావు స్మారక ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉచిత కంప్యూటర్ శిక్షణ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం నేర్చుకొని ఉపాధి పొందే అవకాశాలు ఉంటాయి అన్నారు నా నేస్తం ట్రస్ట్ సభ్యులు విజ్ఞన్నను శాలువాలతో ఘనంగా సన్మానించారు ట్రస్ట్ సేవలకు నా వంతు విరాళంగా 50,000 ఇస్తున్నట్లు ప్రకటించారు మా సేవలను గుర్తించి 50,000 విరాళంగా ఇవ్వడం మాకు ఇంకా బాధ్యత పెరిగిందని నా నేస్తం ట్రస్ట్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు కట్ల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి వీరగోని లక్ష్మీనారాయణ ట్రస్టు

## ఉచిత మెగా వైద్య శిబిరం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జమాతే ఇస్లామీ హింద్ పెద్దపల్లి యూనిట్ ఆధ్వర్యంలో శనివారం ఫారాన్ కాంప్లెక్స్‌లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో ఫార్చున్ మెడ్ కేర్ ఆసుపత్రి, న్యూ పల్స్ ఆసుపత్రి, శరత్ మ్యాక్సీ విజన్



వారి సౌజన్యం ఈ మెగా వైద్య శిబిరాన్ని చేపట్టారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు హాజరై ప్రారంభించారు. కార్డియాలజిస్ట్ (హృదయ సంబంధిత చికిత్స) విభాగంలో 152 మందికి, జనరల్ మెడిసిన్ (సాధారణ ఆరోగ్య సమస్యలు) విభాగంలో 123 మందికి, ఆర్థోపెడిషియన్ (ఎముకలు, కీళ్ల సమస్యలు) విభాగంలో 52 మందికి, కంటి పరీక్షలు 134 మందికి, డెంటల్ సర్జన్ (పళ్లు, నోటి సంబంధిత చికిత్స) విభాగంలో 67 మందికి, పీడియాట్రిషియన్ (శిశువుల, పిల్లల ఆరోగ్య సేవలు) విభాగంలో 54 మందికి, గైనకాలజిస్ట్ (మహిళల ఆరోగ్య సేవలు) విభాగంలో 72 మందికి మొత్తం సుమారు 450 మందికి పరీక్షలు చేసి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ పెద్దపల్లి అధ్యక్షులు అబ్దుల్ హై జావీద్, మాజీ జడ్పీటీసీ గోపగోని సారయ్య గౌడ్, సయ్యద్ మస్రత్, మొహమ్మద్ ఖాలీమోద్దీన్, జావిద్ అలీ అజ్మీ, డాక్టర్ల బృందం జునైద్, రుహి, ఫహద్, రాజ్ కుమార్, ఫార్చ్యూన్, మెడ్ కేర్ ఆసుపత్రి క్యాంపు ఇన్‌చార్జి గజవెల్లి గణేష్ పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు.

ఓదెల ప్రభాతవార్త.

ఓదెల మండలం లంబాడితండ గ్రామంలో బంజారాల ఆరాధ్య దైవం, సంఘ సంస్కర్త శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆ మహనీయుడికి పుష్పాంజలి ఘటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్. బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని వారిని కొనియాడి గ్రామ ప్రజలతో కలిసి వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ,సింగిల్ విండో డైరెక్టర్ గుగోతుల పరిష నాయక్ మాజీ డైరెక్టర్ భూక్య సేవినాయక్ గుగోలోతు లక్ష్మణ్ మాజీ కార్పొరేషన్ మెంబర్ గుగులోతు స్వామి గుగ్గులోతు రాజు బానోత్ తుకారాం గుగ్గులోతు కుమార్ గుగ్గులోత్ సంజయ్ కుమార్ బానోత్ రాజకుమార్ గట్టు రాము గుగ్గులోతు నిమ్మ నాయక్ మరియు లంబాడి తండ గ్రామ ప్రజలు పాల్గొన్నారు...



గౌరవ అధ్యక్షుడు అర్స నపల్లి రాజేశ్వరరావు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచి వెంకటేశ్వరరావు ఉప సర్పంచ్ వెంకటేశ్వరరావు బూర్ల సత్యం మండిగ రాజనర్సయ్య పరశురామ్ గౌడ్లతో పాటు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన సింగిల్ విండో పాలకవర్గం

ప్రభాత వార్త ఎలిగేడు

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీ కాలాన్ని ప్రభుత్వం ఆరు నెలలు పొడిగించినందున శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు శ్రీధర్ బాబు టి పాబ్ చైర్మన్ కొండూరి



రవీందర్రావు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావులకు ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపు విజయ భాస్కర్ రెడ్డి విజయభాస్కర్ రెడ్డి డైరెక్టర్లు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపి వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు సొసైటీల ద్వారా రైతులకు అందుతున్న సేవలకు అంతరాయం జరుగుతుందని గ్రహించిన ప్రభుత్వం ఆరు నెలలు పదవీ కాలాన్ని పొడిగించి రైతులకు మరింత సేవ చేసే అవకాశం కల్పించడం పట్ల పాలకవర్గం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సింగిల్ విండో సిబ్బంది పాల్గొన్నారు

## పౌరునికి ఆధార్ నెంబర్ వలే ప్రతి విద్యార్థికి ఎపిఎఆర్ నెంబర్ కేటాయించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హ ర్ష ఎపిఎఆర్ నెంబర్‌పై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

దేశంలో ప్రవృత్తి ఆధార్ నెంబర్ ఎంత ముఖ్యమో, ఒక విద్యార్థికి ఎపిఎఆర్ నెంబర్ అంతే ముఖ్యమని, జిల్లాలో ప్రతి విద్యార్థికి ఎపిఎఆర్ నెంబర్ జనరేట్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఎపిఎఆర్ నెంబర్ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆటోమేటెడ్ పర్మినెంట్ అకౌంట్ రిజిస్ట్రీ (ఎపిఎఆర్) నెంబర్ ద్వారా విద్యార్థులకు సంబంధించిన విద్యార్హత సర్టిఫికెట్లు ఆన్ లైన్‌లో



భద్రపరచడం జరుగుతుందని, విద్యార్థులకు సంబంధించిన సమగ్ర రికార్డులు ఇందులో అందుబాటులో ఉంటాయని అన్నారు. మన జిల్లాలో విద్యాశాఖ పరిధిలో చిన్న పిల్లల నుంచి ఇంటర్ వరకు ప్రతి విద్యార్థికి ఎపిఎఆర్ నెంబర్ జనరేట్ చేయాలని, జిల్లాలో ఇప్పటి వరకు 54శాతం విద్యార్థులకు ఎపిఎఆర్ నెంబర్ జనరేట్ చేయడం జరిగిందని, మరో రెండు మూడు రోజులలో ఈ సంఖ్య 75శాతం చేరేలా అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. ఎపిఎఆర్ నెంబర్ జనరేట్ కావడం వల్ల వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర ప్రమాదాలలో మన సర్టిఫికెట్లు కోల్పోయినప్పుడు ఆన్లైన్ నుంచి మనం తీసుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## కుటుంబ సర్వే నమోదుకు దరఖాస్తులు

సుల్తానాబాద్ ప్రభాతవార్త

సామాజిక కుటుంబ సర్వేలో కుటుంబాలు నమోదు చేసుకొని వారి దరఖాస్తులు ప్రజా పాలన సేవా కేంద్రము మండల ప్రజాపరిషత్ సుల్తానాబాద్ కార్యాలయంలో ఈనెల 16 నుండి 28 వరకు ఉదయం 8 నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడుతుందని ఎంపీడీవో దివ్యదర్శన్ రావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత దరఖాస్తు ఫారంలు అందుబాటులో ఉన్నాయని సుల్తానాబాద్ మండల పరిధిలోని 27 గ్రామపంచాయతీ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు.

## ఇద్దరు పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్య

పెగడపల్లి, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని మద్దులపల్లి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. తల్లి తన ఇద్దరు పిల్లలకు విషమిచ్చి తాను తాగి ,మందు తాగిన విషయాన్ని భర్తకు వీడియో కాల్ చేసి చెప్పింది. భర్త ఆ సమయంలో గ్రామంలో లేకపోవడంతో గ్రామంలోని సమీప బంధువుకు తెలపడంతో ఆయన ఇంటికి వెళ్లి చూసేసరికి తల్లి, ఇద్దరు పిల్లలు అపస్మారక స్థితిలో పడిపోయి ఉన్నారు. వెంటనే చికిత్స నిమిత్తము జగిత్యాల ఆస్పత్రికి అక్కడి నుండి మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాదుకు తరలించారు. చికిత్స పొందుతూ తల్లి మృతి చెందగా ఇద్దరు పిల్లల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి ఎస్సై, గ్రామస్తులు తెలిపిన వరాల ప్రకారం మద్దులపల్లి గ్రామానికి చెందిన కంబాల తిరుపతి కి జగిత్యాల పట్టణానికి చెందిన హారికతో సుమారు 13 ఏళ్ల క్రితం వివాహం జరిగింది.



వీరికి ఇద్దరు సంతానం. కుమారుడు కృష్ణంత్ (10), కూతురు మాయాంత లక్ష్మి (8), మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారు. తిరుపతి హారిక దంపతులు వ్యవసాయం చేస్తూ, అలాగే తిరుపతి ఒగ్గు కథలు చెబుతూ జీవనం సాగిస్తున్నారు. ఏమి జరిగిందో కానీ గురువారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో హారిక గడ్డి మందు తాగి తన ఇద్దరు పిల్లలకు తాగించింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ హారిక శుక్రవారం మృతి చెందగా, ఇద్దరు పిల్లల పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. మృతురాలు అన్న కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి కిరణ్ తెలిపారు. ఫిర్యాదు అందుకొని ఆత్మహత్య కేసు నమోదు చేసి మరింత సమాచారం సేకరించేందుకు మృతురాలి హారిక భర్త తిరుపతి సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని పోలీసులు విచారణ చేస్తున్నట్లు సమాచారం

## రైతులకు కెనాల్ నీటిని వెంటనే విడుదల చేయాలి

,ఎండపల్లి, ప్రభాతవార్త,





ఎక్కువగా రైతాంగానికి పంటలు పండేందుకు ఎస్సారెస్పీ నీరే ఆధారం.నీరు లేనిదే పంటలు పండే పరిస్థితి లేదు,ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా మండలంలోని రైతుల పంటలకు పుష్కలంగా నీరు అందించాల్సిన రంగ దాముని పల్లి రిజర్వాయర్ లో 10 అడుగుల నీళ్లు ఉన్నప్పటికీ ,మండలంలోని వివిధ గ్రామాల కు రావలసి న డి 83/ఎ కెనాల్ కి నీళ్లు వదిలే గేర్ బాక్స్ ను కొందరు కావాలనే దాచి పెట్టి, దొరక నివ్వకుండ చేసి, మండల ఆయకట్టు రైతులకు రాకుండా చేసి, జంగల్ నాల ప్రాజెక్టు కు అక్రమంగా నీరు తరలిస్తున్నారని, అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ,రైతులు అనుమానం, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, నీళ్ళు వదిలే గేర్ బాక్స్ లేక పోవడంతో చివరి అయకట్టు వరకు నీరందని పరిస్థితి నెలకొన్నదని. అంబారిపేట కొండాపూర్ ఎండపల్లి గుల్లకోట చర్లపల్లి ఆత్మకూర్ దమ్మన్నపేట రైతులు వాపోతున్నారు,గత వారం రోజులుగా వచ్చిన నీటిని అక్రమంగా జంగల్ నాలకు తరలించుకు పోతున్న ఎస్సా రెస్పి అధికారులు పట్టించుకోవడంలేదని ,గేరు బాక్స్ తీసుకు వెళ్లిన వారిపై అధికారులు చర్యలు తీసుకోక పోవడంతో పంటలకు నీళ్లు రాకుండా రైతులకు నష్టం జరుగుతుందని మండల బిజెపి నాయకులు సీగిరి ఆనంద్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,కేవలం కెనాల్ నీటిపైనే ఆధారపడి పంటలు పండించే రైతుల పరిస్థితి ఐతే చెప్పక్కర్లేదు,కెనాల్ నీరు రాకపోతే వ్యవసాయ బావుల్లో నీరు అడుగంటి పోయి కనీసం గుంట కూడా పండే పరిస్థితి లేదని,ఇప్పటికైనా గేర్ బాక్స్ బిగించి రైతులకు కెనాల్ ద్వారా చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందేలా చూడాలని ప్రభుత్వ విప్ ఆడ్లూరీ లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించాలని, పంటలు పండించే రైతులు కోరుతున్నారు

## మిత్రుని కుటుంబానికి అండగా చిన్న నాటి మిత్రులు,21500,రూపాయల ఆర్థిక సాయం అందజేత

,ఎండపల్లి, ప్రభాతవార్త,

న్ననాటి కాలంలో వారితో పాటు చదువుకున్న మిత్రుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబానికి తోటి స్నేహితులు శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. ఎండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 199091 సంవత్సరంలో వారితోపాటు విద్యను అభ్యసించిన మండల కేంద్రానికి చెందిన చీకటి వెంకటేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.మృతునికి భార్య,కుమారుడు ఒక కుమార్తె,కలిగి ఉన్నారు, ఉన్నారు,కుటుంబానికి అండగా ఉండే పెద్ద దిక్కును కోల్పోయి, కుటుంబం రెక్కాడితే గాని డొక్కాడని దీన పరిస్థితిలో ఉంది, దీంతో కుటుంబ పరిస్థితిని గమనించిన, అప్పట్లో వెంకటేష్ తో చదువుకున్న మిత్రులందరూ కలిసి ఆపదలో ఉన్న వెంకటేష్ కుటుంబానికి 21,500 రూపాయలు అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మిత్రులు పాల్గొన్నారు, కాగా



## వీధి కుక్కల దాడిలో 12 మందికి గాయాలు.

.తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త..

వీధి కుక్కలు దాడి చేయడంతో 12 మందికి గాయాలైన ఘటన తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత మూడు,నాలుగు రోజులుగా గ్రామంలో ఉన్న 12 మందిని వీధి కుక్కలు కరవడంతో తీవ్ర గాయలై ఆస్పత్రి పాలయ్యారు. అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి తమను కాపాడాలని ఇందిరమ్మ కాలనీ ప్రజలు వేడుకుంటున్నారు..

## అడవి పంది దాడిలో వ్యక్తి కి తీవ్ర గాయాలు

ప్రభాతవార్త ,ఇల్లంతకుం

శుక్రవారం అర్ధరాత్రి అడవి పంది దాడిలో రేపాక గ్రామానికి చెందిన వ్యక్తి కి తీవ్ర గాయాలయ్యాయి . వివరాల్లోకి వెళితే మండలములోని రేపాక గ్రామానికి చెందిన రొండ్ల కిరణ్ రెడ్డి తమ వ్యక్తిగత పని నిమిత్తం బైకు పై సిద్దిపేట శుక్రవారం ఉదయాన్నే వెళ్ళాడు . పని ముగించుకొని తిరుగు పయనమయ్యారు . శుక్రవారం సుమారు 9 గంటల సమయములో సిద్దిపేట నుండి వయా కిష్టాపూర్ మీదుగా స్వగ్రామానికి వస్తున్న సమయములో మార్గ మధ్యలో అడవి పంది అడ్డు రావడముతో బైకు అదుపు తప్పి కిరణ్ ప్రమాదానికి గురయ్యాడు . తీవ్ర గాయాల పాలైన కిరణ్ ను చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో కరీంనగర్ ఆసుపత్రికి గ్రామ యువకులు తరలించారు .

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకోవాలి

చందుర్తి,ఫిబ్రవరి15:

ప్రభాతవార్త మెదక్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎస్ ఎస్ ఏ ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎస్ఎస్ ఏ జేఏసీ మండల అధ్యక్షులు దేవరాజు అన్నారు. చందుర్తి మండల విద్యా వనరుల కేంద్రంలో భోజన విరామ సమయం లో మెదక్ జిల్లాలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎస్ఎస్ఏ ఉద్యోగులైన రమేష్ నాయక్, శ్రీనివాస్ ల చిత్రపటాలకు పూలమాలవేసి శనివారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు రూ. 20 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో ఉద్యోగులు వినయ్ కుమార్ , తిరుపతి , జ్యోతికుమార్ , కల్పన , మంజుల , అమిన , జ్యోతి , అమృత తదితరులు పాల్గొన్నారు.

## 17 న వృక్షార్చన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

నేరేడుచర్ల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

బిఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 17 న చేపట్టిన వృక్షార్చన కార్యక్రమంలోప్రతి ఒక్కరు మొక్కలు నాటి కెసిఆర్ కు కానుక ఇవ్వాలని డి సి సి బి డైరెక్టర్ దొండపాటి అప్పి రెడ్డి పిలుపునిచ్చారు, శనివారం నేరేడుచర్ల బిఆర్ఎస్ పట్టణ కార్యాలయంలో హరితసేన హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంజమూరి రాజేష్ ఆధ్వర్యంలో వృక్షార్చన గోడ పత్రికను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూకేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త జోగినపల్లి సంతోష్ కుమార్ నిర్వహించే వృక్షార్చనలో భాగంగా మున్సిపల్ పరిధిలో ప్రతి వార్డులు , గ్రామాల్లోని యువత పాల్గొని ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటి వాటిసంరక్షణ బాధ్యతను తీసుకోవాలని కోరారు,బిఆర్ఎస్ హయాంలో కేసీఆర్ చేపట్టిన హరితహారం లో కోట్లాది మొక్కలు నాటడంతో నేడు తెలంగాణలో పచ్చదనం పెరిగింది అన్నారు,అడవుల విస్తీర్ణం పెరగడంలో కేసిఆర్ కృషి ఎంతో ఉందని అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు మాజీ మార్కెట్ చైర్మన్ నాగెండ్ల శ్రీధర్ బాబు,పట్టణ మండలప్రధాన కార్యదర్శ లుచిత్తలూరి పెద్ద సైదులు, ఎల్లబోయినలింగయ్య,మాజీ గ్రంథాల చైర్మన్ గుర్రం మార్కండేయ,బిఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ చిట్యాల శ్రీనివాస్,షేక్ హుస్సేన్,ఇనుపాల పిచ్చిరెడ్డి,శ్రీను నాయక్,శంకర్, తదితరులు పాల్గొన్నారు

## సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలకు మంత్రి ఉత్తమ్ కు ఆహ్వానం

### ఆహ్వానించిన నియోజకవర్గ గిరిజన సంఘ నాయకులు

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో గిరిజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలకు రావాల్సిందిగా పలువురు గిరిజన సంఘం నాయకులు శనివారం హైదరాబాదులో పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు. ఈ విషయంలో మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి తప్పకుండా వస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంఘం నాయకులు మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా.మంజు నాయక్, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్, మాజీ జెడ్పిటిసి మోతిలాల్ నాయక్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బానోత్ తులసి రామ్ నాయక్, తేజావత్ సైదులు నాయక్ వెంకటి నాయక్, వీడి నాయక్, కృష్ణ నాయక్, మూడు. నాగేశ్వరావు నాయక్, బాలా నాయక్ మధు నాయక్, శ్రీనివాస్ నాయక్, గోవింద నాయక్, గబ్రు నాయక్ కిషన్ నాయక్ శోభన్ నాయక్, బాలాజీ నాయక్, శివాజీ రాథోడ్ వస్త్రం నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఆక్రమణ దారులను హెచ్చరిస్తున్న ఎస్ఐ రవిందర్ నాయక్

నేరేడుచర్ల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన వీధులలో ఫుట్ పాత్ లను ఆక్రమించిన దుకాణదారులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని నేరేడుచర్ల ఎస్ఐ రవిందర్ నాయక్ హెచ్చరించారు, ఆయనశనివారం మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి దుకాణాల యజమానుల వద్దకు వెళ్లి పాద చారులకు, వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగించకుండా ఆక్రమించిన ఫుట్ పాతుల నుండి వైదొలగాలని సూచించారు,

# ఎమ్మెల్సీ పోలింగ్ విధులపై సంపూర్ణ అవగాహన ఉండాలి..

## పీఓలు, ఏపీఓల శిక్షణ తరగతులు..

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని నోడల్ అధికారులకు కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో శనివారం మొదటి విడుత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీ సత్యప్రసాద్ మాట్లాడుతూ..ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందని తెలిపారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు కొంత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవహరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని గడువులోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి టోకెన్ నెంబర్లు అందించి ఓటింగ్ చేయించాలని ఆదేశించారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ సామగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్టుక అనుగుణంగా మెటీరియల్ అంతా ఉందా? లేదా సరిచూసుకోవాలని స్పష్టం చేశారు. అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యాయానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీఓలు తమ పర్యవేక్షణలో ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత పీఓలదేనని స్పష్టం చేశారు. పోలింగ్ అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.






# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటి చేస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వుట్కూరి నరేందర్ రెడ్డి సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలంగాణ ఎస్.సి,ఎస్.టి ఉపాధ్యాయ సంఘం తెలియజేసింది. తెలంగాణ ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ నరేందర్ రెడ్డి కి రాష్ట్రం లో ఉన్న ఎస్సి, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను వారి జనాభా ఆధారంగా ఎస్సి లకు 18 శాతం రిజర్వేషన్ పెంపునకు కృషి చేసి భర్తీ చేయిస్తానని తెలిపారు. ఎస్.సి, ఎస్.టి వర్గాల ఉద్యోగులు, పట్టభద్రులు వుట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి శక్తి వంచన లేకుంగా కృషి చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం సభ్యుడు జి.శంకర్,బి.రాజు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పూర్తి ఏర్పాట్లు

**500 మంది ఎన్నికల సిబ్బందికి శిక్షణ పూర్తి**

**జిల్లాలో 51 పట్టభద్రుల పోలింగ్ స్టేషన్లు**

**20 ఉపాధ్యాయ పోలింగ్ స్టేషన్లో 18 కామన్ పోలింగ్ స్టేషన్లు**

**ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కలెక్టర్ రాబోయే పట్టభద్రుల ఉపాధ్యాయుల కౌన్సిల్ జరగబోయే ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ ఆఫీసర్ అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ మరియు అదర్ పోలింగ్ ఆఫీసర్ (500) మందికి శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగినది .ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో 51 పట్టభద్రుల పోలింగ్ స్టేషన్లో మరియు 20 ఉపాధ్యాయ పోలింగ్ స్టేషన్లో కలవని మరియు వీటిలో 18 కామన్ పోలింగ్ స్టేషన్లు కలవని తెలిపినారు పై పోలింగ్ స్టేషన్లో తేదీ 27 ఫిబ్రవరి 2025 రోజున జరగబోయే పట్టభద్రుల ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి శిక్షణ తరగతులను పూర్తి చేయడం జరిగినది మరియు దానికి సంబంధించి పూర్తి ఏర్పాట్లను చేయడం జరిగినదని జిల్లా కలెక్టర్ తెలిపినారు ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా మరియు రెవెన్యూ డివిజన్ అధికారి మెట్పల్లి ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు

# బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఘనంగా అఖండ హరినామ సంకీర్తన..

## సౌండ్ సాదుపాయం ఎర్పాటు చేసిన శ్రీ కృష్ణ ఫౌండేషన్..

**ప్రభాతవార్త బీర్పూర్:**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవస్థానంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి అఖండ హరినామ సంకీర్తనను శ్రీకృష్ణ ఫౌండేషన్ వారి సహాయ సహకారంతో సౌండ్ సదుపాయం ఏర్పాటు చేయగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భజన బృందం వారు పాల్గొని స్వామివారి సంకీర్తనలు ఆలపించారు. అఖండ హరినామ సంకీర్తనలను చూసిన భక్తులు భక్తితో పరవశించిపోయారు. భగవంతుని నామస్మరణతో సంకీర్తనతో భజన బృందం వారు అలసిపోకుండా ఆనంద సంతోషాలతో భగవంతుని ఆమస్మరణతో పరవశించిపోయారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చక బృందం వారి దేవస్థానం అధికారులు మండల అన్ని గ్రామాల భజన బృందం సభ్యులు ,పాల్గొన్నారు. అఖండ హరి నామ సంకీర్తనలు రెండు



రోజులలో బాగంగా ఈరోజు కూడ సంకీర్తన కార్యక్రమం జరుగుతుందని భక్తులందరూ పాల్గొనవలసిందిగా అర్చకులు తెలిపారు. అఖండ హరినామ సంకీర్తన లో భాగంగా సౌండ్ సదుపాయం ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ ఫౌండేషన్ వారికి ఆలయ ఈవో శ్రీనివాస్ అర్చక బృందం ధన్యవాదాలు తెలిపారు.

# పక్కా కార్యాచరణతో మాదక ద్రవ్యాల నియంత్రణ

## డ్రగ్స్ నియంత్రణకు అవగాహన కార్యక్రమాలతోపాటు విస్తృత తనిఖీల నిర్వహించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..

**సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త**

జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని కలెక్టర్ శనివారం నిర్వహించారు.

జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాలు సరఫరా చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రగ్స్ నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణ తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని తెలిపారు . గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని అన్నారు. మన జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ , డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని, గంజాయి రహిత జిల్లాగా సిరిసిల్ల మార్చే క్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత, డ్రగ్ ఇన్స్పెక్టర్ భవాని ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

